@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
ఆదివారం
13 సెప్టెంబర్ 2026
సూర్యాపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :73
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



- దిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- అతిథులు అందరికీ స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది
- స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రాధాన్యతలు
- వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం



## దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు

భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు

డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

# పన్నుపై అపోహలొద్దు



- 20 శాతాన్ని సీఎం ఆమోదం మేరకు 10 శాతానికి తగ్గిస్తున్నాం
- 'క్యూర్'లో ఆస్తి పన్నుల పెంపుపై స్పష్టతనిచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు
- ఈ మేరకు బిల్లుకు సవరణ ప్రతిపాదించిన స్పీకర్.. ఆమోదించిన అసెంబ్లీ
- అపెక్స్ కౌన్సిల్‌కు మేయర్లనూ ఆహ్వానించాలని కోరిన బీజేపీ, ఎంఐఎం

హైదరాబాద్

కోర్ అర్బన్ రీజియన్‌లో పన్నులపై అపోహలు వద్దని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. ప్రతి ఏటా 20 శాతం ఆస్తి పన్నులు పెరుగుతాయనే విషయం వాస్తవం కాదన్నారు. పన్నులు ఎలా అంటే అలా పెంచడానికి వీల్లేదని, ప్రస్తుతం అమల్లో ఉన్న కంప్యూటేషన్ పద్ధతి ప్రకారమే పన్నులు పెరుగుతాయని, గరిష్టంగా 10 శాతానికి మించి పెరగవన్నారు. అది కూడా కేవలం 0.15 శాతం నివాస, 0.75 శాతం వాణిజ్య సముదాయాల మీద మాత్రమే పడుతుందని వివరించారు. శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు--2026 (క్యూర్)ను ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు చట్టం లక్ష్యాలను వివరించారు. క్యూర్ పరిధిలోని - మిగతా 11లో



## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

- మోదీ సర్కార్‌కు కాంగ్రెస్ కీలక సూచనలు
- గ్లోబల్ సౌత్‌లో భారత్‌పై నమ్మకం పెంచాలన్న కాంగ్రెస్ ఇరాన్ విషయంలో ఉన్న అనుమానాలకు సమాధానం ఇవ్వాలన్న హస్తం పార్టీ
- సమ్మిట్ వివరాలపై మోదీ ప్రెస్‌మీట్ పెట్టాలని డిమాండ్
- ఇరాన్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందే!
- యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి

# అన్ని సౌకర్యాలు అందిస్తాం

## భక్తితో గణనాథుడిని పూజిద్దాం

- గణేశ్ మండప నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు హాజరు.
- గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలి
- ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలి
- హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి
- ఏసమస్యలున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది



హైదరాబాద్

గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని - మిగతాద11లో

# మేం కొత్తగా పెట్టిందేమీ లేదు

- అయితే ఉండకూడనివి కూడా 22ఏ జాబితాలో పడ్డాయి
- అప్‌డేట్ కాని ధరణి కాపీనే మళ్లీ అప్‌లోడ్ చేయడంతోనే సమస్యలు
- తప్పు జరిగిన మాట వాస్తవం... కానీ సరిదిద్దుతున్నాం
- దొంగే పోలీస్‌ను దొంగా దొంగా అన్నట్టు బీఆర్‌ఎస్ వైఖరి
- ప్రజల ఆస్తులపై హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం
- ఏడాదిన్నరలోపే భూముల సర్వే చేస్తాం
- ధరణి ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లో భయంకర విషయాలు తేలాయి... అన్నీ 'సెట్'కు పంపాం



హైదరాబాద్

'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత 22ఏ జాబితాలో పెట్టిన భూములేవీ లేవు. మేం అధికారంలోకి వచ్చాక ఈ జాబితాను కొత్తగా తయారు చేయలేదు. 1999లో ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌ను రిజిస్ట్రేషన్ చేసినప్పుడు ఈ జాబితా అవసరం వచ్చింది. అప్పటి నుంచి కొనసాగుతోంది. 2009లో కోర్టు ఆదేశానుసారం ఈ జాబితా తయారు చేశారు. 2009--15 వరకు ఈ జాబితాపై హైకోర్టులో రెండువేల కేసులు పడ్డాయి. ఆ సమయంలో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 22ఏ జాబితా భూములను ఐదు కేటగిరీల్లో వర్గీకరించాలని చెప్పింది. కానీ, బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పని చేయలేదు. ఈ నేపథ్యంలో 2017--25 వరకు హైకోర్టులో 28,611 కేసులు పడ్డాయి. దీంతో 45 రోజుల్లో ఈ జాబితా - మిగతా 11లో



## ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

- ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి
- భారత ఎన్నికల ప్రక్రియపై సీఈసీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారు
- యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు
- 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత

# ఎప్పటిలోగా తొలగిస్తారో చెప్పాలి

- 22ఏ భూముల నుంచి ప్రజలకు ఎప్పుడు విముక్తి కల్పిస్తారు:హరీశ్‌రావు
- తప్పు జరిగిందని ఒప్పుకున్నారు.. క్షమాపణ చెప్పి గడువు ప్రకటించాలి
- తన కుటుంబంపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని నిలదీత
- 29 ఎకరాలు నావని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: ఎమ్మెల్యే పల్లా

హైదరాబాద్

రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన 22ఏ నిషేధిత భూముల సమస్యకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం రాత్రి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా బాధితులకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అబద్ధాల ప్రవాహం పారించారని ఆరోపించారు. తాను అడిగిన ఏ ప్రశ్నకూ మంత్రి సమాధానం చెప్పలేదన్నారు. డిసెంబర్ 3, 2025న - మిగతా 11లో



## సంపాదకీయం

# ప్రైవేటీకరణ వివాదంలో ఇస్రో

ఇస్రో ప్రైవేటీకరణ అంశం చుట్టూ వివాదం రాజుకుంది.ఇస్రో ప్రైవేటీకరణ అంశంపై స్పష్టత ఇవ్వాలంటూ ఆ సంస్థకు చెందిన తొమ్మిది ఉద్యోగ సంఘాలు చైర్మన్‌కు లేఖ రాయడం ఈ అంశంపై చర్చకు దారితీసింది.అయితే, ఈ ప్రైవేటీకరణ అంశం 'నిరాధారమైనది' అని ఇస్రో చెబుతోంది.ఇదే విషయంపై ఇండియన్ నేషనల్ – స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ చైర్మన్ పవన్ కుమార్ గోయెంకా 'ఎక్స్'లో స్పందించారు.'భారత అంతరిక్ష రంగానికి ఇస్రో మూల స్తంభంగా ఉంటుంది" అని ఆయన చెప్పారు.న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) తరపున ఇస్రో తయారు చేసిన ఎన్నో సాంకేతికతలు వాణిజ్య అవసరాలకు వాడుకునేందుకు స్టార్టప్‌లకు బదిలీ అయ్యాయని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక సమాచారం ప్రకారం తెలుస్తోంది.అయితే, ప్రైవేటు సంస్థల కారణంగా భారత అంతరిక్ష రంగం అభివృద్ధికి ఊతం ఇచ్చినట్లవుతోందని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ కో–ఫౌండర్ పవన్ కుమార్ చెప్పారు.సెప్టెంబరు 5న జీఎస్ఎల్వీ ద్వారా ఇస్రో జియో ఇమేజింగ్ శాటిలైట్స్‌ను ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించింది.ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత ఇస్రోలోని తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్‌కు బహిరంగ లేఖ రాశాయి.ప్రైవేటీకరణ, భవిష్యత్తులో ఇస్రో పాత్ర తదితర అంశాలను ప్రస్తావిస్తూ లేఖను విడుదల చేశారు ఉద్యోగులు.ఉద్యోగ సంఘాల తరపున ఇస్రోలోని 5వేల మంది ఉద్యోగులకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నామని, మొత్తం 18,100 మంది ఉద్యోగులలో తమ సంఘాల ప్రతినిధులు 27శాతం మంది ఉన్నారని అందులో ప్రస్తావించారు.అసలు ఈ వివాదానికి ఆగస్టులో ఇన్–స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి.రానున్న రోజుల్లో రాకెట్లు (లాంచ్ వెహికల్స్)ను ఇస్రో స్వయంగా తయారు చేయదు. వాటి తయారీ బాధ్యత ప్రైవేటు సంస్థలు లేదా ప్రభుత్వ రంగ సంస్థలకే అప్పగిస్తాం. ఇప్పటికే ఎస్ఎస్ఎల్వీ ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలోనే తయారువుతోంది.రోజువారీ ప్రయోగాలకు ఉపయోగించే లాంచ్ వెహికల్స్ కాకుండా ప్రత్యేక సందర్భాలు, పరిశోధనలు, ప్రత్యేక కక్ష్యలో ప్రవేశపెట్టే రాకెట్లను తయారు చేసే సాంకేతికతపై ఇస్రో దృష్టి పెడుతుంది. ఆ తర్వాత ఆ టెక్నాలజీని కూడా ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తుంది" అని పవన్ గోయెంకా చెప్పారు.ఇప్పటికే 120 రకాల టెక్నాలజీలను ప్రైవేటు సెక్టార్‌కు బదిలీ చేశామని చెప్పారు పవన్ గోయెంకా.ఈ వ్యాఖ్యలు భారత అంతరిక్ష రంగంలో పెద్దఎత్తున చర్చకు దారి తీశాయి ఇస్రోను ప్రైవేటీకరిస్తారని లేదా దాని పాత్రను తగ్గించే ప్రయత్నం జరుగుతోందనే ఊహాగానాలు, తప్పుదోవ పట్టించే సమాచారం ప్రచారం జరుగుతోంది. ఇది పూర్తిగా తప్పు, నిరాధారం" అని ఇస్రో చెప్పింది.అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచడమంటే ఇస్రో పాత్రను తగ్గించడం కాదని సంస్థ స్పష్టం చేసింది."భారత అంతరిక్ష రంగానికి నెక్స్ట్ జనరేషన్ సాంకేతికతల వృద్ధిపై ఇస్రోకు వీలు కల్పించాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం" అని చెప్పింది.అంతరిక్ష రంగంలో భారత్ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రైవేటు రంగం కీలకమని స్కైరూట్ ఏరోస్పేస్ కో ఫౌండర్ పవన్ కుమార్ చందన చెప్పారు.భారత తొలి ప్రైవేటు ఆర్బిటాల్ రాకెట్ 'విక్రమ్ –1'ను స్కైరూట్ ఏరోస్పేస్ ఇటీవలే విజయవంతంగా ప్రయోగించింది."ఇస్రో, ప్రైవేటు స్పేస్ సెక్టార్‌లను కలిపే చూడాలి. అందులో ఇస్రో కీలకమైనది. ప్రైవేటు సెక్టార్ కంపెనీలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ఈ రెండూ కలిస్తేనే భారత అంతరిక్ష రంగం ముందుకు సాగుతుంది" అని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం 2023లో 'ఇండియన్ స్పేస్ పాలసీ' తీసుకువచ్చింది. 2024 ఫిబ్రవరిలో స్పేస్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.ఆ తర్వాత అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లు పెద్దఎత్తున వచ్చాయి. ప్రైవేటు కంపెనీల నియంత్రణ, ప్రోత్సాహకానికి ఇన్–స్పేస్ పనిచేస్తుంది.భారత్‌లో 2033 నాటికి స్పేస్ ఎకానమీ (అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థ) 45 బిలియన్ డాలర్ల (సుమారు 4,248,000 కోట్లు)కు చేరుకుంటుందని అంచనా. ఇందులో 11 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1,038,000 కోట్లు )విలువైన ఎగుమతులు ఉంటాయని భారత్ అంచనా వేస్తోంది.ఈ ఏడాది జులై నాటికి భారత్ స్పేస్ ఏకానమీ సుమారు 8.4 బిలియన్ డాలర్లుగా ఉందని పీఐబీ వెల్లడించింది.2014లో ఒకే ఒక్క స్పేస్ టెక్నాలజీ స్టార్టప్ ఉండగా ఈ ఏడాది మార్చి 31 నాటికి భారత స్టార్టప్‌లలో పెట్టుబడులు 618.5 మిలియన్ యూఎస్ డాలర్లకు (సుమారు రూ. 58,340 కోట్లు) చేరుకున్నాయి.2021–22 లో ఈ పెట్టుబడులు 100.5 మిలియన్ డాలర్లు( సుమారు రూ. 9,480 కోట్లు) ఉండగా.. ఈ ఏడాది మార్చి నాటికి ఆరు రెట్లు పెరిగాయి.ఈ ఆగస్టు నాటికి భారత్‌లో 440 స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌లు రిజిస్టర్ అయినట్లు డీపీఐఐటీ స్టార్టప్ ఇండియా పోర్టల్ లెక్కలు చెబుతున్నాయని పీఐబీ రిపోర్టు చేసింది.ప్రస్తుతం భారత్‌లో ఉన్న స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌లలో 18 స్టార్టప్‌లతో పాటు 52 ప్రభుత్వేతర సంస్థలకు కలిపి అంతరిక్ష రంగ కార్యకలాపాలు నిర్వహించేందుకు 113 ఆథరైజేషన్స్ దక్కాయి."ప్రైవేటు సెక్టార్ పురోగతి అనేది భారత అంతరిక్ష రంగానికి 'బూస్ట్' అవుతుంది. వేలాది ఉద్యోగాలు వస్తాయి. గత మూడేళ్లలో 5వేల ఉద్యోగాలు రాగా, బిలియన్ డాలర్ల పెట్టుబడులు ప్రైవేటు స్పేస్ రంగంలోకి వచ్చాయని గణంకాలు స్పష్టం చేస్తున్నాయి" అని బీబీసీతో పవన్ కుమార్ చందన చెప్పారు.ఇస్రో వినియోగిస్తున్న యంత్రాలలో 80శాతం భాగాలు ప్రైవేటు కంపెనీలే తయారు చేస్తున్నాయని చెప్పారు పవన్ కుమార్ చందన.ఎస్ఎస్ఎల్వీ సాంకేతికతను 2025 సెప్టెంబరు 10న హెచ్ఏఎల్‌కు ఇస్రో, న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్), ఇన్–స్పేస్ సంయుక్తంగా బదలాయించాయి.ఇవి కాకుండా ఇస్రో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ తయారు చేసిన దాదాపు 83 రకాల సాంకేతికతలను బదిలీ చేసేందుకు వివిధ సంస్థలతో ఇన్–స్పేస్ సమన్వయంతో 118 ఒప్పందాలు చేసుకుంది ఎన్ఎస్ఐఎల్.ఇందులో ఎస్ఎస్ఎల్వీ సాంకేతికత సహా ఇండియన్ మినీ శాటిలైట్–1 బస్, ఇస్రో లేజర్ గైరో (ఐఎల్జీ), ట్రై బ్యాండ్ (ఎస్, ఎక్స్, క) యాంటెన్నా ఫీడ్, సిరామిక్ సెర్వో యాక్సెలెరోమీటర్ వంటి సాంకేతికతలున్నాయి.2022లో అగ్నికుల్ కాస్మోస్, స్కైరూట్ ఏరోస్పేస్, పిక్సెల్ మొదలైన స్టార్ట్ ప్పులకు వివిధ టెక్నాలజీల బదలాయింపు మొదలవగా.. ఇప్పటికీ స్పేస్ రంగంలో స్టార్ట్‌అప్పులకు టెక్నాలజీ బదలాయింపు కొనసాగుతోంది.రానున్న సంవత్సరాల్లో కమర్షియల్ రాకెట్ల ప్రయోగానికి భారత్ సిద్ధమవుతోంది. ఇప్పటికే స్కైరూట్ ఏరో స్పేస్ 2022లో సబ్ ఆర్బిటాల్ రాకెట్, 2026లో ఆర్బిటాల్ రాకెట్లను ప్రయోగించింది.2026–27 ఆర్థిక సంవత్సరంలో రెండు రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇన్–స్పేస్ ప్రకటించింది.అలాగే 2027–28 ఆర్థిక సంవత్సరంలో ఆరు ప్రైవేటు రాకెట్ ప్రయోగాలు చేపట్టాలని అంచనా కాగా, ఆయా ప్రయోగాలకు ఇంకా అనుమతులు రావాల్సి ఉందని ఇన్–స్పేస్ చెబుతోంది.

# జన జీవితాలలో కన్పించని జీడీపీ వృద్ధి

జనులు జీడీపీ అంకెలను భుజిస్తారా? అని ఒక విజ్ఞుడు ప్రశ్నించాడు. ఆ ప్రశ్న ఒక వ్యంగ్య ఛలోక్తి. నిజమే. ప్రజలు ఆహారాన్ని తింటారు, వస్త్రాలను ధరిస్తారు, పాదరక్షలు వేసుకుంటారు, తమ పిల్లలను బడికి పంపుతారు, వ్యాధుల నుంచి విముక్తికి ఔషధాలు కొనుక్కుంటారు, మొబైల్ ఫోన్స్ ఉపయోగిస్తారు. వీటితో పాటు టెలివిజన్ కార్యక్రమాలను వీక్షిస్తారు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులను చదవడంలో నిమగ్నమవుతారు, భద్రమైన జీవనం, సంతోషదాయక జీవితాన్ని కోరుకుంటారు-- ఇవన్నీ వ్యక్తుల వినియోగాలు. ఈ మొత్తం వినియోగాల విలువ ఎంత? ప్రభుత్వం విధించే, ఇచ్చే రాయితీలను పరిగణనలోకి తీసుకున్న తరువాత వినియోగం (కన్సంప్షన్), మదుపు (ఇన్వెస్ట్‌మెంట్), ప్రభుత్వ వ్యయం (గవర్నమెంట్ స్పెండింగ్), నికర ఎగుమతులు (ఎక్స్--ఎమ్) మొత్తమే స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ). ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యాన్ని కొలవడానికి జీడీపీ వృద్ధిరేటు చాలా ముఖ్యం. 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (ఏప్రిల్ నుంచి జూన్ వరకు) జీడీపీ అంకెలను గణాంకాల, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసింది. 2025--26 ఆర్థిక సంవత్సర మొదటిత్రైమాసికంతో పోలిస్తే జీడీపీ వృద్ధిరేటు నామమాత్ర (ప్రస్తుత) ధరల ప్రకారం 10.3 శాతంగాను, స్థిర ధరల ప్రకారం 7.8 శాతంగాను నమోదయింది. ఈ గణాంకాల పట్ల ప్రభుత్వ ఆర్థికవేత్తలు ఎనలేని సంతృప్తి, ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. సంశయగ్రస్తులూ తక్కువేవీ కాదు. వీరు అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. జీడీపీ గణాంకాల విశ్వసనీయతపై ప్రస్తుతం ఒక తీవ్ర చర్చ నడుస్తోంది. ఫెడరల్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే 'ఒక దేశం, ఒకే ఎన్నిక' ప్రతిపాదనపై కంటే జీడీపీ అంకెలు, వాటి పెరుగుదల ప్రయోజనాలు ప్రజల జీవితాల్లో ప్రతిబింబిస్తున్నాయా అన్న విషయమై చర్చించడం మంచిది. గణాంకాల, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ వెల్లడించిన జీడీపీ అంకెలు సరైనవని భావిద్దాం. రెండు భిన్న ఆధార సంవత్సరాల (బేస్ ఇయర్స్) ప్రాతిపదికన నామమాత్ర జీడీపీ, వాస్తవ జీడీపీ సంయుక్త వార్షిక వృద్ధిరేటు (కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్ రేట్-- సీఏజీఆర్) ఇలా ఉంది: సంవత్సరం ఎదుట బ్రాకెట్‌లోని మొదటి సంఖ్య ప్రస్తుత ధరల ప్రకారం నామమాత్ర జీడీపీని, రెండో సంఖ్య స్థిర ధరల ప్రకారం వాస్తవ జీడీపీని లక్షల కోట్ల రూపాయల్లో సూచిస్తుంది: ఆర్థిక సంవత్సరం 2022--23: (268.90, 161.65); 2023--24: (301.23, 176.51); 2024--25: (330.68, 187.97); 2025--26: (357.14, 201.90).

సీఏజీఆర్: నామమాత్ర జీడీపీకి 9.92శాతం; వాస్తవ జీడీపీకి 7.69శాతం.

ఆధార సంవత్సరం 2022--23 ప్రాతిపదికన జీడీపీ అంకెలు ఇలా ఉన్నాయి: ఆర్థిక సంవత్సరం 2022--23: (261.77, 261.77); 2023--24: (290.73, 280.94); 2024--25: (317.99, 301.15); 2025--26: (345.37, 324.70).

సీఏజీఆర్: నామమాత్ర జీడీపీకి 9.68శాతం; వాస్తవ జీడీపీకి 7.45శాతం.

కొత్త ఆధార సంవత్సరం ప్రాతిపదికన 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో నామమాత్ర జీడీపీ 88.26 లక్షల కోట్లు కాగా వాస్తవ జీడీపీ 81.36 లక్షల కోట్లు.

2025--26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంలో పెరుగుదల నామమాత్ర జీడీపీ 10.33శాతం, వాస్తవ జీడీపీ 7.82శాతం. పరిగణనలోకి తీసుకున్న నాలుగు ఆర్థిక సంవత్సరాలకు గాను



సీఏజీఆర్ పాత, కొత్త ఆధార సంవత్సరాల ప్రాతిపదికన ఇంచుమించు ఒకే విధంగా ఉండడం గమనార్హం. 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో వృద్ధిరేటు స్వల్పస్థాయిలో మాత్రమే అధికంగా ఉన్నది. దీన్నిబట్టి దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల గురించి మనం ఎటువంటి అభిప్రాయానికి రావచ్చు? ఇదీ నా అభిప్రాయం: 2026--27లో భారత ఆర్థిక వ్యవస్థ దశ దిశ మారలేదు. దాని పురోగమనం వేగం పుంజుకోలేదు. మరి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికి నిజంగా ఏమైనా ఉందా? ఏమీలేదు. పాత ఆధార సంవత్సరం ధరల ప్రాతిపదికన అంచనాలలో స్థిర ధరల్లో జీడీపీ, నామమాత్ర ధరల్లో జీడీపీతో పోలిస్తే చాలా నిరుత్సాహకరంగా ఉన్నది. అయితే కొత్త ఆధారసంవత్సరం ధరల ప్రాతిపదికన అంచనాలలో అలా లేదు. ఎందుకని? ఆ వ్యత్యాసం చాలా చికాకుపరచడం లేదూ? అదలా ఉంచితే అంకెల్లో ఘనంగా ఉన్న జీడీపీ వృద్ధిరేటు సామాన్య ప్రజల జీవితాల్లో అంతే ఉజ్వలంగా ప్రతిబింబిస్తున్నదా? ఉద్యోగాల సృష్టి, వేతనాల పెరుగుదల, వినియోగం పరిమాణం, వ్యాపార వాణిజ్యాలు, పెట్టుబడులు మొదలైన విషయాలలో ఆ వృద్ధి ఎలా కనిపిస్తోంది? కొన్ని ప్రాసంగిక ప్రశ్నలు:

15 నుంచి 29 సంవత్సరాల వయసు యువజనులలో నిరుద్యోగిత రేటు అధిక స్థాయిలో 16.2శాతం మేరకు ఎందుకు ఉన్నది? 29 నుంచి 34 సంవత్సరాల వయసులో ఉన్న పట్టభద్రులలో నిరుద్యోగిత రేటు తరచూ 40 నుంచి 45శాతం దాకా ఉంటోంది. కారణమేమిటి? నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం-- 15 నుంచి 29 సంవత్సరాల వయసులో ఉన్న 8.7 కోట్ల మంది యువజనులు అటు ఉద్యోగంలో గానీ, ఇటు విద్యాభ్యాసం, వృత్తిపరమైన శిక్షణలో గానీ లేరు. ఎందుకని?; వాస్తవ వేతనాల పెరుగుదల చాలా నిరుత్సాహకరంగా ఉన్నది. రోజువారీ కూలీలు, వేతన ఉద్యోగులు, స్వయం ఉపాధి కార్మికులకు ఆ వాస్తవ వేతనాల పెరుగుదల వరుసగా (--) 5.5, 1.7, 3.3 శాతంగా మాత్రమే ఉంది. దేశ కార్మికశక్తిలో రోజువారీ కూలీలు 20శాతంగా ఉన్నారు. వాస్తవ వేతనాల పెరుగుదల అంత ప్రతికూలంగా ఉన్నప్పుడు కాయకష్టంపై బతుకుతున్న కోట్లాది శ్రామికుల జీవితాలలో పండుగలు ఎలా పరిమళిస్తాయి?

నికర ఎఫ్‌డీఐ (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు) చాలా తక్కువగా ఎందుకు ఉన్నాయి? ఎఫ్‌సీఎన్ఆర్ (ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్-- ప్రవాస భారతీయుల కోసం భారతదేశంలోని బ్యాంకుల్లో విదేశీ కరెన్సీలోనే డబ్బు దాచుకునే సౌలభ్యమున్న ఒక ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా. ఈ డిపాజిట్లపై 6 నుంచి 7శాతం వడ్డీ ఇస్తారు) నిధులు పెద్ద ఎత్తున సమకూరుతుండగా విదేశీ పెట్టుబడులు ప్రత్యక్ష మదుపులుగా ఎందుకు రావడం లేదు?; మన విదేశీ మారకద్రవ్య నిల్వలు ఎన్నడూ లేని రీతిలో అత్యధికం (740 బిలియన్ డాలర్లు)గా ఉన్నాయి. అయినా రూపాయి విలువ ఎందుకు పెరగడం లేదు? ఈ ఏడాది జనవరి నుంచి డాలర్--రూపాయి మారకం రేటు దాదాపు 5శాతం మేరకు తగ్గిపోయింది. ఆసియా దేశాల కరెన్సీలలో కెల్లా రూపాయి విలువే చాలా అధమంగా ఉన్నది. ఎందుకని?

ఎగుమతులు పెరుగుతున్నాయి. దిగుమతులూ పెరుగుతున్నాయి. ప్రస్తుత ధరల వద్ద దిగుమతులు చాలా వేగంగా పెరుగుతున్నాయి. మన విదేశీ వాణిజ్యలోటు ఈ ఏడాది ఏప్రిల్--ఆగస్టులో 150 బిలియన్ డాలర్ల మేరకు ఉన్నది. చైనాతో వాణిజ్య లోటు ఈ ఏడాది ఏప్రిల్--జూలైలో 44 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఈ వాణిజ్యలోటు దేశ ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా లేదూ? మేకిన్ ఇండియా, పీఎల్ఐ, ఎన్ఎమ్‌సీపీ మొదలైన పథకాలు మన తయారీరంగాన్ని ఎందుకు మెరుగుపరచడం లేదు? చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులను దేశంలోనే ఉత్పత్తి చేసుకునే సామర్థ్యాన్ని ఎందుకు సమకూర్చడం లేదు?

తయారీరంగం నామినల్ జీవీఏ (నామమాత్ర స్థూల విలువ జోడింపు-- ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయకుండా ప్రస్తుత మార్కెట్ ధరల వద్ద ఒక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి అయిన వస్తు సేవల మొత్తం విలువను లెక్కగట్టే కొలమానం) 13శాతం వద్దే ఎందుకు స్తంభించిపోయింది? ప్రభుత్వ పథకాలు ఈ పరిస్థితిని ఎందుకు చక్కదిద్దలేకపోతున్నాయి?

గ్రాస్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్ (జీఎఫ్‌సీఎఫ్--స్థూల స్థిర మూలధన నిర్మాణం-- ఒక ఆర్థిక వ్యవస్థలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాలు సంపాదించిన, నిర్మించిన స్థిర ఆస్తుల నికర విలువను కొలుస్తుంది) జీడీపీలో 33.5శాతంగా మాత్రమే ఎందుకు ఉండిపోతోంది? ఈ జీఎఫ్‌సీఎఫ్‌లో ప్రైవేట్ కార్పొరేట్ మూలధన వ్యయం ఎంతకూ 12శాతంగా మాత్రమే ఉంటోంది. కార్పొరేట్ మదుపుదారులు మూలధన పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదు?; పెరిగిన జీడీపీ వృద్ధిరేటు మెరుగైన పాఠశాలలు, ఆస్పత్రులు, రహదారులు, మంచినీటి సరఫరా, పోలీసు సేవలకు ఎందుకు దోహదం చేయడం లేదు? ఈ సదుపాయాల విషయంలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనేది ఒక కఠోర వాస్తవం కాదూ?

ఎటుచూసినా నిరుత్సాహకర పరిస్థితులే. మరి జెన్‌జీ యువజనులు నిరసనలు తెలుపడంలో ఆశ్చర్యమేముంది? మంచి భవిష్యత్తు సమకూరగలదనే ఆశాభావాన్ని వారిలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు ఎంతమాత్రమూ పాదుకొల్పడం లేదు. గణాంకాల ప్రకారం మన ఆర్థిక వ్యవస్థ 7.8శాతం వృద్ధిరేటుతో పురోగమిస్తుండవచ్చు, కానీ అత్యధిక ప్రజలు ఆ విషయాన్ని అనుభవపూర్వకంగా నమ్మడం లేదు. పాలకులు ఏమి చెబుతున్నప్పటికీ తమ జీవన ప్రమాణాలు గతంలో కంటే మెరుగ్గా లేవన్న నిజం మాత్రమే వారికి తెలుసు.

# అసెంబ్లీ.. అణచివేత వేదిక

శాసనసభలో సమస్యలపై చర్చ జరిగి పరిష్కారాలు కొంతవరకైనా లభిస్తాయేమోనని తెలంగాణ ప్రజలు ఆశగా ఎదురుచూశారు. తీరా అసెంబ్లీ సమావేశాలు వచ్చేసరికి పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. మొదటి రోజు ప్రధాన ప్రతిపక్షం బారికేడ్లు దాటకుండానే అరెస్టులు, దాడులకులోనై వెనుదిరిగిన పరిస్థితి ఏర్పడింది. రెండో రోజు అసెంబ్లీలో ఏం జరిగిందో ప్రజలకు తెలియకుండా మరొక ప్రేరేపిత నిరసన కార్యక్రమంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మూడవ రోజు ప్రధాన ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యులందరినీ శీతాకాల సమావేశాల నుంచి బహిష్కరించింది. ఇక ప్రధాన సమస్యలు, ప్రజల గోస ఎజెండా మీదకు రాకుండానే సమావేశాలు సాగుతున్నాయి.స్థానిక వార్తలు అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్నయి. సమావేశాలు 7న మొదలయ్యాయి. శనివారం మండలి నిరవధికంగా, అసెంబ్లీ 16కు వాయిదా పడ్డాయి. ఈ ఐదు రోజుల్లో జరిగిన పరిణామాలు చూస్తే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధి చూపలేదనే విషయం స్పష్టమైంది. ఓ వైపు సభ్యులను సభకు రాకుండా అడ్డుకోవడం, సభ జరుగుతుంటే బయట గందరగోళం సృష్టించడం కాంగ్రెస్ నేతల తొండి వైఖరికి నిదర్శనంగా నిలిచింది. అలాగే పాలకపక్షం నేతలు వింత చేష్టలకు పాల్పడ్డారు. కేసీఆర్ ఇంటి ముందు చావు డప్పు పేరిట ఆందోళన నిర్వహించారు. ప్రజల దృష్టిని అసెంబ్లీ నుంచి మళ్లించేందుకు కుట్రలు పన్నారు. ఇందుకు అధికార పక్షమే బాధ్యత వహించాలి. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి మీద చర్చ జరగాలని వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టినా అధికార పక్షం నిర్లక్ష్యం వ్యవహరించింది.

తెలంగాణలో కేసీఆర్ కంటే మెరుగైన పాలన తెస్తామంటూ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తి, పారదర్శక పాలన పేరిట కాంగ్రెస్ హామీలు గుప్పించింది. కానీ హస్తం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఆశించిన మార్పు లేదు. కేసీఆర్ పాలనను చేజార్చుకున్నందుకు ప్రజలు బాధ పడుతు న్నరు. ప్రజాస్వామ్యవాదులకు నైరాశ్యమే మిగులుతున్నది. శాసనసభ వేదికగా ప్రజాసమస్యలపై జరుగవలసిన అర్థవంతమైన చర్చలను పక్కనపెట్టి, నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం, ప్రాంగణం వెలుపల పోలీసులతో అడ్డుకోవడం ఆందోళనకరం. కొండంత హామీలిచ్చి, ఆ హామీలను నెరవేర్చడంలో, ప్రజలను పట్టిపీడిస్తున్న క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి కొంచెం కూడా చిత్తశుద్ధి లేదనేది స్పష్టమవుతున్నది. శాసనసభలో ప్రశ్నలను తప్పించుకోవడం, వీధుల్లో నిరసనలను పోలీసు బలప్రయోగంతో అణచివేయడం ద్వారా ప్రభుత్వం తన జవాబుదారీతనం నుంచి పూర్తిగా తప్పుకొంటున్నది.

ప్రజాస్వామ్యంలో అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి లభించే ఒక బాధ్యత. అయితే, ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును పరిశీలిస్తే, ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి లేదా క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎంతమాత్రం సిద్ధంగా లేదనేది స్పష్టమవుతున్నది. ఎన్నికల ముందు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు' సహా ఎన్నో ఆకర్షణీయమైన హామీలను ప్రభుత్వం అమలు చేయలేక చేతులెత్తేసింది.

రైతుభరోసా, రుణమాఫీ, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలు అటకెక్కాయి. కనీసం ఎప్పుడు అమలు చేస్తారో కూడా ప్రభుత్వం చెప్పడంలేదు. స్పష్టమైన కాలానుగుణ ప్రణాళిక, బడ్జెట్ కేటాయింపులు లేకుండా కేవలం కాలయాపన చేస్తున్నది. హామీల అమలుపై శాసనసభలో ప్రశ్నలు సంధించినప్పుడు ప్రభుత్వం వద్ద తగిన డాటా కానీ, స్పష్టమైన సమాధానాలు కానీ లభించడం లేదు. శాసనసభను చర్చల వేదికగా కాకుండా, అణచివేత సాధనంగా మార్చడం ఆక్షేపణీయం. సభలో ప్రతిపక్షాలపై పేర్కొన్న ఆరు కీలక సమస్యలపై సమగ్ర చర్చను కోరినప్పుడు, ప్రభుత్వం వాటికి సమాధానాలు చెప్పి పరిష్కార మార్గాలు చూపాలి. కానీ, ప్రతిపక్ష సభ్యులను వరుసగా సస్పెండ్ చేయడం ద్వారా సభాహక్కుల ఉల్లంఘన చేస్తున్నది. అసెంబ్లీ గేట్ల వద్దే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం ప్రభుత్వ అభద్రతా భావాన్ని, నిర్లక్ష్యాన్ని తెలియజే స్తున్నది. సభలో చర్చలు జరక్కుండా, ప్రజల దృష్టి మళ్లించేలా సభను త్వరితగతిన ముగించడం లేదా హడావుడిగా బిల్లులు పాస్ చేసుకోవడం ప్రభుత్వం తన జవాబుదారీతనం నుంచి పారిపోవడమే అవుతుంది.

రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా నేడు సంతోషంగా లేదు. భూమి హక్కులు కోల్పోయిన బాధితులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక సతమతమవుతున్న విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు, దాదాపు ఆరు విడతల డీఏలు బకాయిలు పడి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు రోజువారీగా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు. అయితే, ఆందోళనకారుల వద్దకు వెళ్లి మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాల్సిన ప్రభుత్వం, వారిపై పోలీసు కేసులు పెట్టడం, ముందస్తు నిర్బంధాలు, అసెంబ్లీ ముట్టడి పిలుపులను భగ్నం చేయడానికి సరిహద్దుల్లో బారికేడ్లు కట్టడం వంటి చర్యలకే ప్రాధాన్యమిస్తున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ అత్యున్నతమైనది, అలాగే సభాపతి స్థానం అత్యంత గౌరవప్రదమైనది. స్పీకర్ పదవికి ఎన్నికైన వ్యక్తి ఏ పార్టీకి చెందినవారైనా, ఆ పీఠంలో కూర్చు న్న తర్వాత రాజ్యాంగబద్ధంగా, రాజకీయాలకు అతీతంగా, నిష్పాక్షికంగా వ్యవహరించాలి. సభలో అధికార, ప్రతిపక్షాల హక్కులను పరిరక్షించడం స్పీకర్ ప్రాథమిక బాధ్యత. అయితే, ప్రస్తుతం స్పీకర్ స్థానం నిష్పాక్షికతను కోల్పోయి, ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి, సభా కార్యకలాపాల నుంచి వారిని దూరంగా ఉంచడానికి ఉపయోగపడుతున్నదనే విమర్శలు రావడం చాలా బాధాకరం. ప్రజాప్రతినిధులపై ఎలాంటి ప్రామాణికమైన లేదా అధికారిక ఆధారాలు లేకుండా ఏకపక్షంగా సస్పెన్షన్ వేటు వేయడం అత్యంత విచారకరం. ఈ ధోరణిపై అత్యున్నత నాయస్థానం పలు సందర్భాల్లో ఆందోళన వ్యక్తం చేసింది. రాజారామ్ పాల్ కేసులో (2007) సభకు చర్యలు తీసుకునే అధికారం ఉన్నప్పటికీ, ఆ అధికారాలు రాజ్యాంగానికి, ప్రాథమిక హక్కులకు లోబడి ఉండాలని, న్యాయ సమీక్షకు అతీతం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# ఉప్పల్‌లో 32 కుటుంబాలకు రూ.18.64 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





- పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా సీఎం సహాయనిధి: మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. వివిధ డివిజన్లకు చెందిన మొత్తం 32 కుటుంబాలకు రూ.18,64,400 విలువైన చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కాగా, కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.లబ్ధిదారుల వివరాలు:

బొజ్జ సంతోష్ కుమార్, మీర్‌పేట్ కైలాసగిరి, హెచ్‌బీ కాలనీ -- రూ.47,500,లక్కాకుల స్వప్న, న్యూ రామ్‌నగర్ కాలనీ, ఉప్పల్ -- రూ.60,000,ముత్తయ్య, న్యూ విజయపురి కాలనీ, ఉప్పల్ -- రూ.60,000,నర్సన్ పద్మారాణి, కురుమనగర్, ఉప్పల్ -- రూ.46,000,చింతల యాదగిరి, బాలాజీనగర్, రామంతపూర్ -- రూ.60,000,
గౌస్, బాలాజీనగర్, రామంతపూర్ -- రూ.60,000,
బోయిని సాయి, చిలకనగర్, ఉప్పల్ -- రూ.60,000,
పిన్నింటి బాలమణి, కుమ్మరిబస్తి, ఉప్పల్ -- రూ.35,000,
ఎండి అక్రమ్ హుస్సేన్, భారత్‌నగర్, ఉప్పల్ -- రూ.60,000,
జీవన్ కుమార్, చుక్క గాంధీనగర్, ఉప్పల్ -- రూ.12,000,
కేసారం శ్రీనివాస్, కుషాయిగూడ, ఉప్పల్ -- రూ.60,000,
కంచిబొట్ల నాగసుధ, మారుతినగర్, కాప్రా -- రూ.60,000,
తేజస్వి శాఖ, భారత్‌నగర్, ఉప్పల్ -- రూ.37,000,
సల్ల వికాస్, చిలకనగర్, ఉప్పల్ -- రూ.18,000,
మారుబుట్ల వెంకటరమణ, జై జవాన్ కాలనీ, కాప్రా -- రూ.42,500,కోట ధనరాజ్, రాఘవేంద్రనగర్, ఉప్పల్ -- రూ.1,22,400,దర్పనేని బ్రహ్మ ప్రకాష్, ఆకుల నారాయణ కాలనీ, సైనికపురి -- రూ.1,40,000,జెట్టా మౌనిక, వాసవినగర్, రామంతపూర్ -- రూ.60,000, వట్టే రాజప్రసాద్ రెడ్డి, బాపునగర్, అంబర్‌పేట్ -- రూ.60,000,బాయికడి మమత, గాంధీనగర్, కాప్రా -- రూ.25,000,చిరాకుల్లా సురేష్ గౌడ్, వెంకట్ రెడ్డినగర్, రామంతపూర్ -- రూ.60,000,మెతుకుపల్లి కొండల్ రెడ్డి, చేగుంట, మెదక్ -- రూ.15,000,చింతల నవీన్ కుమార్, వెంకట్ రెడ్డినగర్, రామంతపూర్ -- రూ.60,000,
మహమ్మద్ రషీద్ ఖాన్, అన్నపూర్ణ కాలనీ, ఉప్పల్ -- రూ.60,000,సిహెచ్ మాధవి, బాలాజీనగర్, రామంతపూర్ -- రూ.47,500,మహమ్మద్ అబ్దుల్ సమీర్, రవీంద్రనగర్, హబ్సిగూడ -- రూ.29,000,మారం సుగుణమ్మ, బీరప్పగడ్డ, ఉప్పల్ -- రూ.47,500కుంట్ల ఆదిరెడ్డి, విజయపురి కాలనీ, ఉప్పల్ -- రూ.1,80,000,గజ్వేల్లి రాంరెడ్డి, కిష్టారెడ్డి కాలనీ, ఉప్పల్ -- రూ.60,000,దోమ అరుణ, గణేష్‌నగర్, ఉప్పల్ -- రూ.60,000,శ్రీకాంత్ పి, శాంతినగర్, ఉప్పల్ -- రూ.60,000,పి. మహేశ్వరావు, కాప్రా, ఉప్పల్ -- రూ.60,000 తదితర లబ్ధిదారులకు పరమేశ్వర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలను పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఖ

# ఉప్పల్‌లో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త):**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉప్పల్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్పన రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై భక్తులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందుకే పర్యావరణహితమైన మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రకృతిని పరిరక్షించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణహిత పద్ధతులను పాటించాలని పిలుపునిచ్చారు. భక్తితో బప్పాను స్వాగతించి, మట్టి వినాయకుడిని పూజించి ప్రకృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు దోహదపడింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# 6 వారాలలో 1784 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

- కోటి 45,20,000/- జరిమానా . . . 124 మందికి వారం రోజులు జైలు శిక్ష
- వివరాలు వెల్లడించిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన 6 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 1784 మంది పట్టుబడగా వారిని నిజామాబాద్, బోధన్, అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 124 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికి కోటి 45,20,000/- జరిమానా విధించినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 2 నుంచి 12 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 1784 కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోవాలని, డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడునన్నారు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడునని, మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ -- 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడునన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడునని సీపీ తెలిపారు.




## పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

- వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి
- ఎస్ఐ ముప్పు సురేష్

**చిట్యాల 12 ( మీవార్త )**



వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ ప్రజలకు సూచించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండపాల వద్ద యువత జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ వైర్ల సమీపంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక మండపాలను రోడ్లపై పెట్టకూడదని, సీనియర్ సిటిజన్లు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, రోగులకు ఇబ్బంది కలగకుండా స్పీకర్లు, బాక్సుల ధ్వని ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువతకు గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది నుండి తగిన సహకారం లభిస్తుందన్నారు.

## హనుమకొండ నేడు (ఆదివారం )ఎన్‌డీఏ, ఎన్ఏ, సీడీఎస్ పరీక్షలులి

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఎన్. రవి, కేంద్ర పరిశీలకులు ఉమేష్ కుమార్ మీనా

**మన మీ వార్త సెప్టెంబర్12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





హనుమకొండ జిల్లాలో ఈ నెల 13న(ఆదివారం)జరగనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నావల్ అకాడమీ (ఎన్‌డీఏ, ఎన్ఏ)-2, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్)-2 పరీక్షలను నిర్వహించే పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి శనివారం పరిశీలించారు. హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగిళి బాలికల డిగ్రీ, పీజీ కళాశాలలను అదనపు కలెక్టర్ రవి, కేంద్ర పరిశీలకులు ఉమేష్ కుమార్ మీనా సందర్శించి పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా గదులు, అభ్యర్థులకు కల్పిస్తున్న తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ తదితర ఏర్పాట్లను వారు పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా జరిగేవిధంగా బాధ్యతలు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి,అడిషనల్ తహసీల్దార్లు రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

- వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి
- సీఐ వెంకటరాజ గౌడ్ ఎస్ఐ సుభాష్ గౌడ్






**మనోహరాబాద్ సెప్టెంబర్ 12 (మన మీ వార్త ప్రతినిధి)**

వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని తుప్రాన్ సిఐ వెంకటరాజా గౌడ్, ఎస్ఐ సుభాష్ గౌడ్ లు ప్రజలకు సూచించారు. మనోహరాబాద్ మండల పరిధిలో శుభం గార్డెన్ లో వినాయక మండపాల పీస్ కమిటీ మరియు నిర్వాహకుల సమావేశంలో మాట్లాడారు. మండపాల వద్ద యువత జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ వైర్ల సమీపంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.వినాయక మండపాలను రోడ్లపై పెట్టకూడదని, సీనియర్ సిటిజన్లు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, రోగులకు ఇబ్బంది కలగకుండా స్పీకర్లు, బాక్సుల ధ్వని ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువతకు గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది నుండి తగిన సహకారం లభిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు .

## వినాయక మండపాల వద్ద కొత్త కేబుల్ వైర్లు ఏర్పాటు చేయించిన ఆకారపు అరుణ్ పటేల్

**రామంతపూర్, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త):**





వినాయక చవితి వేడుకల నేపథ్యంలో వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో వినాయక మండపాలకు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ మెయిన్ వైర్ల సమస్యను ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ పరిష్కరించారు. కాలనీలోని వినాయక మండపాల వద్ద విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉండటాన్ని గమనించిన కాలనీవాసులు ఈ విషయాన్ని అరుణ్ పటేల్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ప్రమాదకరంగా ఉన్న ప్రదేశంలో వైర్లను సరిచేయించి, కొత్త కేబుల్ వైర్లు ఏర్పాటు చేయించారు. వినాయక చవితి వేడుకలు సురక్షితమైన వాతావరణంలో నిర్వహించుకునేలా తక్షణ చర్యలు తీసుకున్న అరుణ్ పటేల్‌కు కాలనీవాసులు, వినాయక మండపాల నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కోర్టు ఆదేశాలు ధిక్కరణ.

**- పంచాయతీ కార్యదర్శి పై సస్పెన్షన్ వేటు !**

**- గృహ నిర్మాణానికి సంబంధించిన విషయంలో కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి ప్రియాంక సస్పెన్షన్ కు గురయ్యారు**



**మనోహరాబాద్ సెప్టెంబర్ 12 మన మీ వార్త ప్రతినిధి**

మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రియాంక కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపిస్తూ కలెక్టర్ కు కల్లకల్ గ్రామానికి చెందిన నత్తి చంద్రకళ ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలడంతో ఆమెపై సస్పెన్షన్ వేటుపడింది. ఈ విషయాన్ని ఎంపీడీవో కృష్ణమూర్తి శుక్రవారం ధృవీకరించారు ప్రస్తుతం ప్రియాంక ముప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె సస్పెన్షన్ నేపథ్యంలో ముప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి ఇన్చార్జి కార్యదర్శిగా ఎవరిని నియమించారనే విషయంపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడం గమనార్హం.

**సమాచారం ఇవ్వడంలో ఎంపీడీవో నిర్లక్ష్యం?**

కలెక్టర్ నుంచి సస్పెన్షన్ కు సంబంధించిన ఆదేశాలు వచ్చినప్పటికీ ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు ప్రజలకు తెలియకుండా గోప్యంగా ఉంచడంపై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ కు గురైన విషయాన్ని మండల స్థాయి అధికారి ఎందుకు వెల్లడించలేదనే దానిపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## సత్యపాల్‌రావు జన్మదిన వేడుకలు



**కాసిపేట, సెప్టెంబరు 12: (మన మీ వార్త మండల ప్రతినిధి)**

దేవాపూర్ ఓరియంట్ (అదానీ) కంపెనీ యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డీసీసీ జనరల్ సెక్రటరీ వేముల కృష్ణ ఆధ్వర్యంలో ధర్మారావుపేట రామాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. సత్యపాల్‌రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో పూజలు చేపట్టారు.అనంతరం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు.

ఈ కార్యక్రమంలో ధర్మారావుపేట మాజీ ఎంపీటీసీ పార్వతీ మల్లేష్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యపాల్‌రావు జన్మదినం సందర్భంగా హరితహారం



**కాసిపేట, సెప్టెంబరు 12: (మన మీ వార్త మండల ప్రతినిధి)**



ఓరియంట్ సిమెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్‌రావు 57వ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కాసిపేట మండలంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. డీసీసీ జనరల్ సెక్రటరీ వేముల కృష్ణ ఆధ్వర్యంలో ధర్మారావుపేట రామాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. సత్యపాల్‌రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు.

దేవాపూర్‌లో గ్రామ సర్పంచ్ సిడం రాందాస్, అదానీ సిమెంట్ యూనియన్ నాయకులు, గ్రామ నాయకులు, సత్యపాల్‌రావు అభిమానుల ఆధ్వర్యంలో పెద్దాపూర్ రోడ్డుకు ఇరువైపులా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లోనూ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మారావుపేట మాజీ ఎంపీటీసీ పార్వతీ మల్లేష్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, యూనియన్ నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు, సత్యపాల్‌రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ నిబంధనలు తప్పకుండా పాటిస్తూ వైద్య సేవల నిమిత్తం వచ్చే పేషెంట్స్ కు జిల్లా వైద్య అధికారి

**మన మీ వార్త సెప్టెంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





మానవీయ కోణంలో సేవలు అందించాలని హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య పేర్కొన్నారు.
ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ , జిల్లా మేనేజర్ శ్రీ విక్రమ్, మున్సిపల్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి రోహిణి హాస్పిటల్, ఏకశిలా హాస్పిటల్ లను సంయుక్తంగా ఐవీఎూ తనిఖీ చేశారు.
ఆసుపత్రిలో సేవలందిస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్ల వివరాలు , అందిస్తున్న సేవలకు తీసుకునే ఫీజుల వివరాలతో కూడిన ధరల పట్టిక, మరియు వివిధ ప్రభుత్వ అనుమతులకు సంబంధించిన అనుమతులు వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ , సీఎంఆర్ఎఫ్, మరియు ఇతర విభాగాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.
వివిధ పథకాలలో పొందుపరిచిన నియమాలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాలని వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు . డిఎంహెచ్ఓ కార్యాలయానికి సమర్పించవలసిన వివిధ రిపోర్టులను సకాలంలో అందజేయాలన్నారు.
అక్కడ అందిస్తున్న సేవలకు సంబంధించిన ఫీజుల పట్టిక వచ్చిన వారికి కనిపించే విధంగా తగినంత సైజులో ప్రముఖంగా ప్రదర్శించకపోవడం , గుర్తించిన ఇతర లోపాలకు సంబంధించి రెండు ఆసుపత్రులకు కూడా నోటీసులు జారీ చేస్తామని డాక్టర్ అప్పయ్య తెలియజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం కన్సల్టేషన్ ఫీజులు, వైద్య సేవలకు ఎంత తీసుకోవాలి అనే ధరల పట్టికను, సేవలు అందిస్తున్న డాక్టర్స్ వివరాలను పేషెంట్లు వారి సహాయకులు క్లినిక్లు లేదా ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు పరిశీలించాలన్నారు.

## ఓటర్ల అభ్యంతరాలు, దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త సెప్టెంబర్12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





ఎస్ఐఆర్--2026లో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ కాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.
స్పెషల్ ఇంటెన్సివ్ కాంపెయిన్‌లో భాగంగా శనివారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న స్పెషల్ క్యాంపెయిన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, ఓటర్ల నుంచి ఫామ్ 6,7,8 దరఖాస్తుల ప్రక్రియను మరియు ఎస్ ఐ ఆర్ లో భాగంగా నోటీస్ డిస్ట్రిబ్యూషన్ విధానం, సంబంధిత పత్రాల పరిశీలన, రికార్డుల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. కొత్తవాడ ఆటోనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు శివనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల మరియు మామునూర్ లోని 166, 167,168 పోలింగ్ స్టేషన్లలో స్పెషల్ క్యాంపెయిన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.
ఆయా కేంద్రాల్లో హాజరైన ఓటర్ల వివరాలు, వారి నుంచి స్వీకరిస్తున్న అభ్యంతరాలు, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి వచ్చే ప్రతి అభ్యంతరం, దరఖాస్తును నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలపై వచ్చే అభ్యంతరాలను కూడా నిర్దేశిత ఫాం 6,7,8 లలో నమోదు చేయాలని సూచించారు.
ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. సార్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ పరిశీలనలో వరంగల్ ఆర్డీవో సుమ, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఆర్డీవో కార్యాలయం ఝశీ ఫణికుమార్ సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్‌లో 5 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**- కష్టకాలంలో పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండ: మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**వెంకట్ రెడ్డి నగర్, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గంలోని వెంకట్ రెడ్డి నగర్‌లో ఐదు కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ సహకారంతో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.వెంకట్ రెడ్డి నగర్ కాలనీ, వాసవి నగర్ ప్రాంతాలకు చెందిన ఐదు కుటుంబాలకు మొత్తం రూ. 3.53 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి.రాగి వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి నగర్ కాలనీ -- రూ. 1,13,000,జెట్టా మౌనిక, వాసవి నగర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ -- రూ. 60,000,చిరాకుల్లా సురేష్ గౌడ్, వెంకట్ రెడ్డి నగర్ కాలనీ, రామంతపూర్ -- రూ. 60,000,చింతల నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి నగర్ కాలనీ, రామంతపూర్ -- రూ. 60,000 తదితర లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీఎం సహాయనిధి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాప్రత్యేక ప్రచార దినాలను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి

**- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**- ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**

**మన మీ వార్త సెప్టెంబర్12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినాలను అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి సూచించారు.
శనివారం ములుగు, మల్లంపల్లి, వెంకటాపురం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారుల అందుబాటు, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులు, క్లెయిమ్స్, అభ్యంతరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంతోపాటు ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.
కొత్తగా ఓటరు నమోదుకు ఫారం--6, పేర్ల తొలగింపునకు ఫారం--7, వివరాల సవరణకు ఫారం--8 దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.
ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రత్యేక ప్రచార దినాల్లో బూత్ స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ ఎన్. విజయభాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నగేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ సాత్విక్, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు

- మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ

కాసిపేట, సెప్టెంబరు 12: (మన మీ వార్త మండల ప్రతినిధి)

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ (ఎఫ్‌పీవో) ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. బీసీ సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో ఆదివారం ఉదయం 10 గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయం (పాత హనుమాన్ గుడి) వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎఫ్‌పీవో చైర్మన్ ఎంబడి కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. మట్టి సహజసిద్ధమైన పదార్థం కావడంతో నీటిలో సులభంగా కలిసిపోతుందని, పూజల అనంతరం పర్యావరణంపై ప్రతికూల ప్రభావం తక్కువగా ఉంటుందని తెలిపారు. పూజా సామగ్రి, అలంకరణల్లోనూ సాధ్యమైనంత వరకు సేంద్రియ, సహజ పదార్థాలను వినియోగించాలని సూచించారు. స్థానిక కళాకారులను, సంప్రదాయ మట్టి విగ్రహాల తయారీని ప్రోత్సహించడంతోపాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు.

## ఏఐపీసీ జాతీయ చైర్మన్‌గా నియమితులైన మధు యాష్కీ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తుమ్మల సందీప్ భూషణ్





హైదరాబాద్, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త):

ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) నూతన జాతీయ చైర్మన్‌గా నియమితులైన మధు యాష్కీ గౌడ్‌ను ఏఐపీసీ తెలంగాణ రాష్ట్ర విభాగం సివిల్ సొసైటీ అండ్ పాలసీ రీసెర్చ్ హెడ్ తుమ్మల సందీప్ భూషణ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐపీసీ జాతీయ చైర్మన్‌గా ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వృత్తి నిపుణులు, మేధావులు, విధాన పరిశోధకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రజా విధానాల రూపకల్పనలో ఏఐపీసీ మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. తుమ్మల సందీప్ భూషణ్ అభినందనలకు మధు యాష్కీ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## -మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా మేడ్చల్ రామస్వామి.



మనోహరాబాద్ సెప్టెంబర్ 12 మన మీ వార్త ప్రతినిధి.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గా కాళ్ళకల్ గ్రామానికి చెందిన మేడ్చల్ రామస్వామిని నియమించినట్లు కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి, మహిపాల్ రెడ్డి,ఎరుకలి నరసింహ, మద్దూరి నాగరాజు గౌడ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు. తనపై నమ్మకంతో మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా బాధ్యతలు అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాయదుర్గ్ వక్ఫ్ భూముల పరిరక్షణకై పోరాడుదాం

- ఇప్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి

జవహర్ నగర్ సెప్టెంబర్ 12: (వార్త ప్రతినిధి)



రాయదుర్గ్ వక్ఫ్ భూముల పరిరక్షణకై పోరాడుదామని, ప్రభుత్వం అమ్ముకోవాలని చూడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి తెలిపారు. వక్ఫ్ బచావో తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని శనివారం ప్రకటించారు. వక్ఫ్ భూముల వేలం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాస్వామికంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల ముస్లిం మైనార్టీల విద్య, ఉపాధి, ఇతర సామాజిక వర్గాల ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున రాజకీయాలకు అతీతంగా భూముల పరిరక్షణకు ఐకమత్యంతో మెలగాలని సూచించారు. ఇందిరాపార్కు వద్ద ఆదివారం నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027--28 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్లలో 9వ మరియు 11వ తరగతుల్లో ప్రవేశాల కోసం

మన మీ వార్త సెప్టెంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రవేశాల కోసం నిర్వహించే లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్--2027 -- ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ జవహర్ నవోదయ విద్యాలయాల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు మరియు ఇతర సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు, 9వ మరియు 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని నవోదయ విద్యాలయ సమితి నిర్ణయించింది. ఈ ప్రవేశాలు బీఎూ విధానం ప్రకారం బాహ్య సంస్థ నిర్వహించే ఎంపిక పరీక్ష ఆధారంగా జరుగుతాయి. జవహర్ నవోదయ విద్యాలయాలు పూర్తిగా ఉచిత విద్యను అందించే సహవిద్యా (జశీ-వంఅఎజ్ఞఅశీఖుశ్రీ), నివాస పాఠశాలలు. 9వ తరగతిలో హిందీ మాట్లాడే ప్రాంతాల నుంచి హిందీ మాట్లాడని ప్రాంతాలకు, అలాగే దీనికి విరుద్ధంగా విద్యార్థుల మైగ్రేషన్ విధానం ఉంటుంది. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసమే ప్రధాన లక్ష్యం. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు జదీూజు అనుబంధంతో, చీజఖ=ు పాఠ్యప్రణాళిక ఆధారంగా ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుంది.

9వ తరగతి ప్రవేశానికి అర్హత :
విద్యార్థి జన్మతేది 01-05-2012 నుంచి 31-07-2014 మధ్య ఉండాలి. రెండు తేదీలు కలుపుకొని.
2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ ఉండాలి.
విద్యార్థి ప్రవేశం కోరుతున్న జేఎూ ఉన్న అదే జిల్లాలోని ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 8వ తరగతి చదివి, విద్యా సంవత్సరం పూర్తి చేయాలి.

11వ తరగతి ప్రవేశానికి అర్హత :
విద్యార్థి జన్మతేది 01-06-2010 నుంచి 31-07-2012 మధ్య ఉండాలి.
2026--27 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతూ ఉండాలి.
జేఎూ ఉన్న అదే జిల్లాలోని ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతి చదివి విద్యా సంవత్సరం పూర్తి చేయాలి.

ముఖ్యమైన తేదీలు
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 30-09-2026
ఎంపిక పరీక్ష తేదీ: 10-04-2027
పరీక్ష 9వ మరియు 11వ తరగతులకు నిర్వహించబడుతుంది.

రిజర్వేషన్
75% సీట్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు
25% సీట్లు పట్టణ ప్రాంత విద్యార్థులకు
విద్యార్థి తన చదువులో ఏదైనా భాగాన్ని పట్టణ ప్రాంతంలో చదివినట్లయితే, అతడిని/ఆమెను ఖతీఖుఅ ఖుఅఎఅఅఙ్ఞవగా పరిగణిస్తారు.
గ్రామీణ ప్రాంతం అంటే పాఠశాల గ్రామపంచాయతీ పరిధిలో ఉండటం; పట్టణ ప్రాంతం అంటే పాఠశాల మున్సిపాలిటీ/కార్పొరేషన్ పరిధిలో ఉండటం.
ూజ, ూ,ూ౧ మరియు బాలికలకు భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇతర రిజర్వేషన్లు వర్తిస్తాయి.
ఆన్‌లైన్ దరఖాస్తు
అర్హత కలిగిన విద్యార్థులు చీుజశీఖుఖు ఎఅఎుఖుశ్రీఖుఖు ఖుఎఔఅ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. పత్రంలో 9వ మరియు 11వ తరగతుల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ దరఖాస్తు లింకులు కూడా ఇవ్వబడ్డాయి.
టి రమేష్
పీఎం శ్రీ పాఠశాల -- జవహర్ నవోదయ విద్యాలయం, మామూనూర్, వరంగల్.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి






ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కనకదుర్గ కాలనీ, వడ్డేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సుధానగర్ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ కానీ అనామాలు ఇస్ జాబితాలో ఉన్న ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన విచారణ కేంద్రాలను, కొత్తగా ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణకు చేపట్టిన స్పెషల్ క్యాంపెన్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రక్రియ అమలు తీరును పరిశీలించారు.
ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు చేపడుతున్న మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల జారీ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు సంబంధించిన నోటీసులను ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే అందించాలని బీఎల్ఓలకు సూచించారు. సెలవు రోజుల్లో ఉద్యోగులు, వ్యాపారులు సాధారణంగా తమ ఇళ్ల వద్ద అందుబాటులో ఉండే అవకాశం ఉన్నందున, బీఎల్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లు ధ్రువీకరణ పత్రాలు సమర్పించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. చిన్నచిన్న లోపాలు లేదా వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న సందర్భాల్లో సంబంధిత ధ్రువీకరణ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేసి, నిబంధనల ప్రకారం విచారణ (హియరింగ్) ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి దశను నిబంధనల మేరకు పూర్తి చేసి, ఓటర్లకు అవసరమైన సమాచారం, సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏఈఆర్వోలు, బీఎల్ఓలు యాప్ ద్వారా నిర్వహిస్తున్న డాక్యుమెంట్ అప్‌లోడ్, హియరింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఈఆర్వో/ హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, హనుమకొండ ఏఈఆర్వో /తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యంతో డీలర్ల దందా..

# ఉమ్మడిజిల్లాలో బినామీలదే రాజ్యం..

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లో కొన్ని చౌక ధరల దుకాణాలు బినామీల చేతుల్లో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో డీలర్లు వీటిని ఇతరులకు అప్పగించి నెలవారీగా కమీషన్లు తీసుకుంటున్నారు. దుకాణాలు దక్కించుకున్న బినామీలు బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడుతూ.. అందినకాడికి దండుకుంటున్నారు. దందా దర్జాగా కొనసాగుతున్నా.. తనిఖీలు మరిచిన అధికారుల తీరుపై సర్వత్రి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రెవెన్యూ అధికారుల అండదండలతో..!**

నిజామాబాద్ జిల్లాలో 760 రేషన్ దుకాణాలు ఉన్నాయి. 4,02,035 రేషన్ కార్డులు ఉండగా..కామారెడ్డిలో 583 రేషన్? దుకాణాలు ఉండగా.. 2,53,297 రేషన్? కార్డులు ఉన్నారు. పురపాలికలు, పట్టణాల్లో విలీనమైన గ్రామాల్లో పలు రేషన్ దుకాణాలను అనేక చోట్ల బినామీలే నిర్వహిస్తున్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో అనధికార వ్యక్తులు దుకాణాలు నిర్వహిస్తున్నారని ఆరోపణలున్నాయి.

**నిబంధనలు ఏం చెప్తున్నాయంటే..**

రేషన్ డీలర్ మృతి చెందినా.. తొలగించినా, రాజీనామా చేసిన చోట నిర్ణీత ప్రక్రియ ద్వారా కొత్త డీలర్?ను నియమించాలి. గతేడాది జిల్లాలో కొత్తకార్డులు మంజూరు చేశారు. అయితే కార్డులకు అనుగుణంగా దుకాణాలు కేటాయించలేదు. 500 కార్డులకు మించి ఉంటే అదనంగా మరో దుకాణం తప్పనిసరి. కొత్త పంచాయతీల్లో కార్డుల సంఖ్యతో నిమిత్తం లేకుండా చౌకధరల దుకాణం ఏర్పాటు చేయాలి.

**అదనపు బాధ్యతలతో ఆపసోపాలు**

బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై అధికారులు కేసు నమోదు చేసి ఆ దుకాణ బాధ్యతను సమీప డీలర్?కు (ఇన్?ఛార్జిగా) అప్పగిస్తున్నారు. ఇలా కొందరు డీలర్లు రెండు, మూడు దుకాణాల బాధ్యతలను చేపట్టాల్సి వస్తోంది. దీంతో ఆర్థికంగా బలంగా ఉన్న కొందరు డీలర్లు ఇతరులకు అనధికారికంగా దుకాణాలు అప్పగించి కమీషన్ తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల రెవెన్యూ అధికారులు బినామీలకు వేలిముద్రల ఆథరైజేషన్ ఇవ్వడం గమనార్హం.

**రాజకీయ ఒత్తిళ్లు..!**

ఉమ్మడి జిల్లా పరిధిలోని పల్లెలు, పట్టణాల్లో కార్డుల సంఖ్యకు అనుగుణంగా కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు పాలనా పరమైన, రాజకీయ ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. దీంతో అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. రెగ్యులర్ డీలర్లు లేని దుకాణాల్లో చాలా వరకు బినామీలే పాగా వేస్తున్నారు. అలాంటి వారిని గుర్తించి కేసు నమోదు చేయాలని గతంలో సర్కారు పౌరసరఫరాలశాఖ అధికారులను ఆదేశించినా.. క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదు. అక్రమాలకు పాల్పడిన రేషన్ డీలర్లపై చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల అధికారులు చెప్తున్నా ఇందుకు భిన్నంగా మారింది. ఇప్పటికైనా బినామీల రేషన్?దుకాణాలపై చర్యలు తీసుకోవాలని.. లబ్ధిదారులకు ఇప్పందుల్లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త):** బీరప్ప గడ్డ డివిజన్‌లోని జాహిద్ నగర్ కాలనీలో జాహిద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై కాలనీ సభ్యులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని,



మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. సంప్రదాయాన్ని కాపాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా యువత, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.కార్యక్రమంలో జాహిద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సునీల్ కుమార్, ఫరూక్, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నరేందర్ నాయక్, మీనేష్, శ్రీకాంత్ గౌడ్, ముజీబ్ మీరజ్, రాజ్ కుమార్, పద్మజ, ప్రసన్నలక్ష్మి, సంతోషిని, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైద్యబండి వెంకన్నకు వైద్యరత్నా అవార్డు మరియు ధన్వంతరి కాంస్య విగ్రహ ప్రధానం

మన మీ వార్త సెప్టెంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



మన వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ గ్రామవాసి అయిన భారతీయ సనాతన సాంప్రదాయ ఆయుర్వేద వైద్యులు వైద్యశ్రీ బండి వెంకటేశ్వర్లు గారు ఆయుర్వేద వైద్యమునకు, వైద్య సంఘమునకు చేస్తున్న సేవలను గుర్తించి సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో జరిగిన పారంపర్య వైద్య మహాసంఘం నిర్వహించుకున్న ద్వితీయ వార్షికోత్సవ, తృతీయ జాతీయ సదస్సులో 10 రాష్ట్రాలకు సంబంధించి ప్రతినిధులు, వైద్యులు, వైద్యగురువులు, వైద్యమిత్రులు మరియు శైవక్షేత్ర పీఠాధిపతులు భారత ధర్మదేవతా బ్రహ్మచారి, వైద్యరత్న శ్రీశ్రీశ్రీ శివస్వామీజీ గారి చేతుల మీదుగా పి.వి.యమ్.ఎస్. "వైద్యరత్నా అవార్డు" మరియు ధన్వంతరి దేవుని కాంస్య విగ్రహం ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారంపర్య వైద్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. చంద్రశేఖర్రాజు, తెలంగాణ పి.వి.ఎమ్.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దొంత యాత్రిమహాఋషి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సజ్జన రమేష్, ఉపాధ్యక్షులు రామంచి శ్రీనివాస్, చావా భానుప్రసాద్ మరియు ఇతర 9 రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యబండి వెంకన్న మాట్లాడుతూ మనది భారతదేశం మన వైద్యం భారతీయ సనాతన సాంప్రదాయ ఆయుర్వే వైద్యం. ఇది మన దేశ వైద్యం. మన వైద్యం ఎన్నో వేల సంవత్సరాల నుంచి మన ఋషులు, మునులు పరిశోధనలు జరిపి గ్రందస్తం చేసిన కొన్ని వేల తాళపత్ర గ్రంధాలు, వైద్యగ్రంధాలు కలిగి ఉండి భారతదేశ వ్యాప్తంగా ఇప్పటికి కొన్ని లక్షల మంది వైద్యులు కలిగి ఉన్న దేశం మన భారతదేశం. ఈ వైద్య గ్రంధాల ఆధారంగా ఎన్నో మొండి వ్యాధులకు మందులను కనిపెట్టుకొని ఉన్న వైద్యులు అందరు మన దేశ వారసత్వ సంపద ఈ వారసత్వ సంపదకు మన భారతీయులు అందరు వారసులే. ఈ వారసత్వ సంపదను కాపాడుకునే తరుణం వచ్చింది. భారతీయులుగా మనం అందరం ఈ మన వైద్య విధానాలను కాపాడుకుంటూ వీటి ఆధారంగా పునఃపరిశోధనలు జరిపించి ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు మందు కనుక్కొనబడని వ్యాధులను మన ఈ వైద్యగ్రంధాలు, వైద్యుల వద్ద ఉన్న ఆయుర్వేద జ్ఞానసంపత్తి ఆధారంతో వైద్యరంగంలో ప్రపంచంలోనే మన దేశం అగ్రగామిగా నిలుస్తుంది. చైనా దేశం తమ దేశ వైద్యానికే ప్రథమ ప్రాధాన్యమిస్తుంది" మన దేశం, మన వైద్య విధానాలు, మన వైద్య గ్రంథములు, మన వైద్యుల పరిరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుంటూ వీటి ఆధారంగా పునఃపరిశోధనలు జరిపితే మన దేశం వైద్యరంగంలో ప్రపంచంలోనే నెంబర్వన్ దేశంగా నిలుస్తుంది అని గురుచేశారు.

# వినాయక నిర్వాహణ కమిటీ సభ్యులు నిబంధనలు పాటించాలి

- ఎస్సై పోచంపల్లి సతీష్

చిట్యాల, సెప్టెంబర్ 12 (మీవార్త) :





చిట్యాల మండలంలోని వినాయక నిర్వహణ కమిటీ సభ్యులు నిబంధనలు పాటించాలని ఎస్సై సతీష్ అన్నారు పోలీస్ స్టేషన్‌లో చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై సతీష్ ఆదేశాల మేరకు ఎస్ఐ పోచంపల్లి సతీష్ వినాయక మండపాల కమిటీ సభ్యులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ?ఈ సమావేశంలో వినాయక మండపాల నిర్వహణకు సంబంధించి కీలక నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. నిర్వాహకులు అందరూ ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలన్నారు. దీనికోసం అధికారిక వెబ్‌సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా ఎప్పుడూ మండపం వద్దే అందుబాటులో ఉండాలన్నారు.

- మండపాల వద్ద డీజేల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. పండుగను పూర్తిగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని
- రాత్రి 10 గంటల తర్వాత పెద్ద సౌండ్స్‌తో పాటలు పెట్టకూడదని -విద్యుత్ కనెక్షన్ కోసం సంబంధిత విద్యుత్ శాఖ నుండి విధిగా అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్లకు ఎలాంటి అంతరాయం కలగకుండా రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు పక్కగా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని మండపాలు ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించి సంబంధిత యజమాని అనుమతి పొందాలని సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి మండపం వద్ద తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారి సైబర్ పోస్టర్లను ప్రదర్శించాలని తెలిపారు. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు మరియు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక చవితి గణేష్ మండపాలు శాంతి యుతంగా జరుపుకోవాలి

సెప్టెంబర్ 12 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



వినాయక చవితి గణేష్ మండపాలు శాంతియుతంగా సమరస్యపూర్వకంగా వేడుకలను చేసుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులకు శాంతి కమిటీ సభ్యులతో పోలీస్ స్టేషన్లో ఎస్సై కరుణాకర్ రెడ్డి శనివారం సమావేశ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినాయక మండపాలు నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడారు.

విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రతిరోజు నిర్వహించే వేడుకలు నిమజ్జనం ఊరేగింపు అయేంతవరకు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమ సూచనలను వివరించారు. వినాయక మండపాల నిర్వాహకులు తప్పకుండా అనుమతులు తీసుకోవాలన్నారు. నిబంధనలకు ఉల్లంఘించి డీజే లకు అనుమతిలివ్వడం లేదన్నారు. మండపాల వద్ద ఎలాంటి అనధికారిక కార్యక్రమాలు జూదం, మత్తు, పదార్థాల వినియోగం పంపిణీ ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదు అన్నారు. శాంతి భద్రతలు మత సమరస్యాన్ని కాపాడుతూ అసభ్యకరమైన రెచ్చగొట్టి వివాదాస్పదమైన పాటలు కార్యక్రమాలు బ్యానర్లు పోస్టర్లు ప్రదర్శించరాదు అన్నారు. మండపాల వద్ద తగిన లైటింగ్ విద్యుత్ భద్రత అగ్ని ప్రమాద నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తి కార్యకలాపం కనిపించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఊరేగింపు సమయంలో ఆయుధాలు మండే పదార్థాలు నిషేధిత వస్తువులను ఎవరు వాడకూడదన్నారు. శాంతి భద్రతలను రక్షిస్తూ మతసామ్రాస్యం ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ లా అండ్ ఆర్డర్ నిబంధన ప్రకారం జరుపుకోవాలని సూచించారు. పోలీసుల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతి కమిటీ ఆయా గ్రామాల సర్పంచులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్వాడ పోలీస్ స్టేషన్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది

- గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా అప్రమత్తంగా ఉండండి

మన మీ వార్త సెప్టెంబర్ 12
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా పిక్‌పాకెటర్లు / జేబు దొంగలు . రద్దీ ప్రాంతాలను ఆసరాగా చేసుకుని మొబైల్ ఫోన్లు, పర్సులు మరియు ఇతర విలువైన వస్తువులను దొంగిలించే అవకాశం ఉంది. పూజా సామగ్రి మరియు ఇతర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో మొబైల్ ఫోన్‌ను షర్ట్ జేబులో పెట్టుకోకండి. మొబైల్ ఫోన్, పర్సు మరియు ఇతర విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచండి. రద్దీ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండండి.

మొబైల్ దొంగతనం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. దొంగిలించిన మొబైల్ ద్వారా బ్యాంకింగ్ / ఖ్రా× లావాదేవీలు జరగకుండా వెంటనే సంబంధిత బ్యాంక్ ఖాతాలు, ఖ్రా× సేవలను భద్రపరచండి. మీ మొబైల్‌లో స్క్రీన్ లాక్ మరియు ఇతర భద్రతా ఫీచర్లను తప్పనిసరిగా ఉపయోగించండి. మీ జాగ్రత్తే మీ భద్రతకు రక్షణ. అప్రమత్తంగా ఉండండి -- సురక్షితంగా పండుగ జరుపుకోండి. మట్వాడ పోలీస్ స్టేషన్
వరంగల్ సిటీ పోలీస్

# తండ్రి జ్ఞాపకార్థం..తనయుడి ఉదారత ప్రజలకు డిజిటల్ క్లినిక్ ద్వారా వైద్య సేవలు

- 50 శాతం వైద్యం ఖర్చులు తగ్గింపు
విఎన్ హెచ్ నిర్వాకుడు డాక్టర్ శ్రీనివాస్

సెప్టెంబర్ 12 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



తండ్రి జ్ఞాపకార్థం ఓతనయుడు ఉదారత చూపుతున్నారు. డాక్టర్ శ్రీనివాస్ తనతండ్రికీర్తిశేషులువైద్యుడు నర్సింలువర్ధంతి జాతీయ ప్రథమచికిత్స దినోత్సవం పురస్కరించుకొనివెల్దుర్తి వెంకటేశ్వర నర్సింగ్ హోమ్స్ లో శనివారం ఆర్ ఎక్స్ ప ర్డ్ సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ అవేర్నెస్ లోవైద్యులు వినయ శ్రీనివాసులు రోగులకు అవగాహన పెంపొందిస్తూ వ్యాధులపై తగు సూచనలు చేశారు. వైద్యులుడిఆర్ పట్నాయక్ మాట్లాడారు వ్యాధులు రాకముందే నివారించుకోవడం గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడం సకాలంలో వైద్యులను సంప్రదించి అలవాటును ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ వైద్యులు మాట్లాడుతూతమఆసుపత్రి ప్రాంగణంలో సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్ ద్వారా హైదరాబాద్కు చెందిన ప్రముఖ స్పెషలిస్టు వైద్యుల సేవలను వెల్దుర్తి మండల ప్రజలకు తమ ప్రాంతంలోనే పొందవచ్చని సూచించారు అన్ని రకాల వైద్యం స్వల్ప వ్యయముతో కూడిన వైద్యం అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత వైద్యం చేయించడానికి రాత్రి పగలు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.అలాగేఇకనుండి ఆస్పత్రిలోరోగులకుల్యాబ్ తో పాటుఆసుపత్రి అయ్యే వైద్యం ఖర్చులో 50 శాతం తగ్గింపు చేస్తున్నట్లుతెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ల లక్ష్మోజి డి ఆర్ పట్నాయక్ డాక్టర్ శ్రీనివాస్ ర పార్ట్ బృందం పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ఖిలా వరంగల్‌లోని స్తంభంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిటల్ సర్వేలో భాగంగా చేపడుతున్న భూముల వివరాల నమోదు, మ్యాప్‌లోని వివరాలకు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వేకు మధ్య ఉన్న వ్యత్యాసాలను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియలో వినియోగిస్తున్న సాంకేతికత, భూముల హద్దులు, వివరాల నమోదు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహిస్తూ, భూముల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మ్యాప్ వివరాలు, క్షేత్రస్థాయి పరిస్థితులకు మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని నిశితంగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను సమన్వయంతో, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ పరిశీలనలో వరంగల్ ఆర్డీవో సుమ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, స్తంభంపల్లి గ్రామ రైతులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో 3,000 పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ

- పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యం



జవహర్ నగర్, సెప్టెంబర్ 12: (వార్త ప్రతినిధి)

2026 వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 ఆధ్వర్యంలో 3,000 పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. చిన్నారులు, కుటుంబాలు, పాఠశాలలు, స్థానిక ప్రజలకు ఈ విగ్రహాలను అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు సందేశాన్ని అందించారు.
యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు శ్రీ ఎస్.ఎల్. రాజేష్ మార్గదర్శకత్వంలో, డైరెక్టర్ శ్రీమతి జె. సునీత ఆధ్వర్యంలో, సంస్థ బృందం మరియు వాలంటీర్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడంతో పాటు "గ్రీన్ గణేష్ -- పర్యావరణహిత వినాయక చవితి" అనే సందేశాన్ని సమాజంలోకి తీసుకెళ్లడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. 2009 నుంచి యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్369 సంస్థ విద్య, ఆరోగ్యం, పోషణ, సామాజిక సంక్షేమ రంగాల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అనాథ, సెమీ-అనాథ, పేద మరియు ఒంటరి తల్లిదండ్రుల పిల్లల విద్యకు సహాయం చేయడంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది.

## హబ్సీగూడలో మహమ్మద్ అబ్దుల్ సమీర్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

- రూ.29 వేల ఆర్థిక సహాయం అందజేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి



హబ్సీగూడ, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త):

హబ్సీగూడ డివిజన్ రవీంద్ర నగర్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ సమీర్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.29 వేల చెక్కును ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి చొరవతో ఈ ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యం చేయించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మందుముల పరమేశ్వర్ రెడ్డి, కంది శ్రవణ్ కుమార్ రెడ్డిలకు మహమ్మద్ అబ్దుల్ సమీర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల తీరుపై కాంగ్రెస్ నిరసన:హాజరైన రాజిరెడ్డి





శివ్వంపేట,మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్

అధికారాన్ని కోల్పోయామన్న అక్కసుతో మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ డైరెక్షన్‌లో బీఆర్ఎస్ నాయకులు సభాపతి పదవి విలువలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అవుల రాజిరెడ్డి ఆరోపించారు.శనివారం శివ్వంపేటలోని తూప్రాన్--నర్సాపూర్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకుల తీరును నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.ధర్నా లో రాజిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కేటీఆర్, ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. సభాపతి గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు శాసనసభ గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని అన్నారు.కేటీఆర్,తాతా మధు, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నాయకుల తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో సభాపతి పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,మాజీ జెడ్పిటిసి కమల పూల్ సింగ్,సర్పంచుల పూర్వ అధ్యక్షుడు మురళి గౌడ్ , ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, సుధీర్ రెడ్డి,అరుణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పోషకాహార కిట్ల పంపిణీ చేసిన రాజిరెడ్డి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (12):



రాజిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం శివ్వంపేట మండల కేంద్రంలో సుమారు 2 వందల మంది గర్భిణులకు పోషకాహార కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అవుల రాజిరెడ్డి పాల్గొని గర్భిణులకు కిట్లను అందజేశారు.గర్భిణులు పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి,శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.గర్భిణులకు అవసరమైన పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా,ఏఎంసీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,మాజీ జెడ్పీటీసీ కమల,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మురళీగౌడ్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంతారావు,శ్రీధర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీ భూనీళా సమేత వెంకటేశ్వర కళ్యాణం..





మన మీ వార్త సెప్టెంబర్ 12 వరంగల్ మరి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ విద్యారణ్యపురిలోని విజయ గణపతి ఆలయ సమీపంలో అంగరంగ వైభవంగా శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఇరిగేషన్ శాఖ లో ఇంజనీర్ ఇన్ చీఫ్ గా ఇటీవల పదవీ విరమణ చెందిన పరాంకుశం అనంత వెంకటకృష్ణ,మాధవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణంలో కాలనీవాసులు అనేకమంది ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీనివాస దివ్య అనుగ్రహ సేవా సంస్థ నిర్వాహకులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శనివారం ఈ కళ్యాణోత్సవం జరిగింది.

ఉదయం సుప్రభాత సేవ తో ప్రారంభమైన కల్యాణోత్సవ వేడుకల పరంపరలో, తోమాల సేవ కూడా నిర్వహించారు. శాస్త్ర యుక్తంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవంలో, వధువు పక్షాన పరాన్ కుశం సాత్విక్ సుమేధ, దంపతులు పాల్గొన్నారు. క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్, కొమరవెల్లి రవీందర్, పరాశీ కుశం రవీందర్, రిటైర్డ్ ఇంజనీరింగ్ చీఫ్ విజయ్ ప్రకాష్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఆర్తి పరాంకుశం, తిరునగరి నరసింహ స్వామి, నరేందర్ లతోపాటు గిద్దె నర్సయ్య, జివి పాండురంగారావు, వీరారెడ్డి తదితర కాలనీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉమ్మడి లక్ష్మణాచార్య, తిరునగరి సాహితి, వందన తదితరులు సందర్భోచితంగా ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు

జనగామ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఘనపూర్ (స్టేషన్), లింగాల ఘనపురం, జఫర్గఢ్ మండలాల పరిధిలో గల 108 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు డ్రా నిర్వహణ

మన మీ వార్త సెప్టెంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఘనపూర్ (స్టేషన్), లింగాల ఘనపురం, జఫర్గఢ్ మండలాల పరిధిలో గల 108 డబుల్ బెడ్ రూమ్ (2బీహెఖ) గృహాలను అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధ్యక్షతన డ్రా పద్ధతి ద్వారా పారదర్శకంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపిక కోసం మూడు వనరుల నుంచి అర్హుల జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎల్2 జాబితా, ప్రజావాణి దరఖాస్తుదారులు, ప్రజాప్రతినిధులు లిఖితపూర్వకంగా అందజేసిన పేర్లు -- ఈ మూడు జాబితాల్లోని ప్రతి అర్హ కుటుంబాన్ని ఏకీకృత జాబితాలో చేర్చినట్లు చెప్పారు.

డ్రా మొత్తం వీడియో చిత్రీకరణతో, జిల్లా స్థాయి కమిటీ సమక్షంలో ఇన్-కెమెరా విధానంలో చేపట్టడం జరిగిందన్నారు. డ్రా పూర్తిగా రెండు దశల్లో ఉంటుందని, మొదటి దశలో అర్హ కుటుంబాల ఎంపిక, రెండో దశలో ఎంపికైన కుటుంబాలకు ఫ్లాట్ కేటాయింపు జరుగుతుందని చెప్పారు. డ్రా అనంతరం ఎంపికైన కుటుంబాలకు తాత్కాలిక కేటాయింపు ఉత్తర్వులు జారీ చేసి, మండల స్థాయి బృందాలు అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాయని తెలిపారు.





అర్హత నిర్ధారణ అనంతరం తుది కేటాయింపు ఉత్తర్వులు జారీ చేసి గృహాల స్వాధీనం కల్పిస్తామని వెల్లడించారు. ఎంపిక జాబితాలు గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు జిల్లా వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.

2బీహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వివరాలిలా ఉన్నాయి.. ఘనపూర్ (స్టేషన్) మండలం, పామ్నూర్ గ్రామ పంచాయతీలో గల మొత్తం 57 మంది అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేశారు.

ఇందులో భాగంగా పామ్నూర్ గ్రామ పంచాయతీలో గల 40 రెండు పడక గదుల ఇళ్లకు డ్రా ద్వారా 40 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదే విధంగా 8 మంది వెయిటింగ్ లిస్ట్ లబ్ధిదారులను కూడా డ్రా ద్వారా ఎంపిక చేశారు.

లింగాల ఘనపురం మండలం, కళ్లెం గ్రామ పంచాయతీలో గల మొత్తం 65 మంది అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేశారు.

ఇందులో భాగంగా పామ్నూర్ గ్రామ పంచాయతీలో గల 30 రెండు పడక గదుల ఇళ్లకు డ్రా ద్వారా 30 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదే విధంగా 6 మంది వెయిటింగ్ లిస్ట్ లబ్ధిదారులను కూడా డ్రా ద్వారా ఎంపిక చేశారు.

జఫర్గఢ్ మండలం, తిమ్మంపేట గ్రామ పంచాయతీలో గల మొత్తం 34 మంది అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేశారు.

ఇందులో భాగంగా తిమ్మంపేట గ్రామ పంచాయతీలో గల 25 రెండు పడక గదుల ఇళ్లకు డ్రా ద్వారా 25 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదే విధంగా 5 మంది వెయిటింగ్ లిస్ట్ లబ్ధిదారులను కూడా డ్రా ద్వారా ఎంపిక చేశారు.

జఫర్గఢ్ మండలం, తమ్మడపల్లి గ్రామ పంచాయతీలో గల మొత్తం 19 మంది అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేశారు.

ఇందులో భాగంగా వావిలాల గ్రామ పంచాయతీలో గల 13 రెండు పడక గదుల ఇళ్లకు డ్రా ద్వారా 13 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదే విధంగా 5 మంది వెయిటింగ్ లిస్ట్ లబ్ధిదారులను కూడా డ్రా ద్వారా ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ కిరణ్ ప్రకాష్, ఆడిట్ అధికారి దేవేందర్, లింగాల ఘనపురం, జఫర్గఢ్, ఘనపూర్ (స్టేషన్) తహసీల్దార్లు స్వప్న, శ్రీనివాస్, ఆండాలు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో ప్రజా ప్రయోజనాలే కలగలసి ఉన్నాయ్

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ వలన కక్షిదారులకు చట్టాల ప్రయోజనాలు త్వరితగతిన అందుతాయని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ దారావత్ దుర్గా ప్రసాద్ అన్నారు.జాతీయ లోక్ అదాలత్ ను జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం ఆయన న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.రాజీపద్ధతిన న్యాయ వివాదాలను పరిష్కరించుకున్న న్యాయార్థులు సంతోషకరమైన జీవనాన్ని కొనసాగిస్తారని తెలిపారు.సివిల్, క్రిమినల్ కేసులలో కోర్టు వెలుపల ఎన్నో పంచాయతీలు జరిగి చివరికి కోర్టులో రాజీపడి పరిష్కరించుకోవడం ముదావహమని అన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులు అద్భుతమైన అవకాశాన్ని కల్పించి కక్షిదారుల మధ్య సూహృద్భావ వాతావరణాన్ని కల్పిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కక్షిదారులు న్యాయవాదులతో సంప్రదించి సముచితమైన పరిష్కారం దిశగా అడుగులు వేయాలని కోరారు.న్యాయసేవల చట్టంతో ఎనలేని ప్రయోజనాలు చేకూరుతాయని జడ్జి దుర్గా ప్రసాద్ వివరించారు. అదనపు జిల్లా కలెక్టర్ భుజంగ రావు మాట్లాడుతూ కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో ఎన్నో వెలుసుబాట్లు కోర్టులు కల్పిస్తున్నాయని అన్నారు. లోక్ అదాలత్ అంటేనే ప్రజా కోర్టులని ప్రజలు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోర్టులలో కోర్టు ఫీజు చెల్లించి సివిల్ కేసులు వేసినవారు వాటిని లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్న వాటికి తిరిగి కోర్టు ఫీజు చెల్లించడంలో జరుగుతున్న






జాప్యాన్ని తొలగించడానికి జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే విధంగా అందరిని ప్రోత్సహించినామని నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ప్రకాష్ యాదవ్ తెలిపారు. పౌరుల మధ్య కక్షలు, కార్పణ్యాలు ఉండరాదనే లక్ష్యంతో ఉన్నామని, సమాజంలో శాంతిభద్రతలు సజావుగా ఉంటేనే సమాజానికి మంచిదని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జిలు వడ్డి హరి కుమార్, పాముజుల శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ ప్రజలకు న్యాయసేవలు అందించడంలో తమవంతు బాధ్యతలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక మంచి సమాజ నిర్మాణానికి న్యాయసేవ సంస్థ భాగస్వాములతో కలిసి నడుస్తున్నామని వారు పేర్కొన్నారు. సివిల్, రాజీపడదగిన క్రిమినల్ కేసులను త్వరతగతిన పరిష్కరించుకుని కక్షిదారులు తమ దైనందిన పనులలోకి వెల్లి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభిలషించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ మాట్లాడుతూ మునుపటిలాగానే జాతీయ లోక్ అదాలత్ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ సంస్థ లక్ష్యాలు, ఆశయాలు వివరించారు. కార్యక్రమంలో జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్స్ అంబెం బాలరాజు, నూర్జహన్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ మహమ్మద్ షాదుల్ల, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ శుభం, బాలాజీ, ప్రమోద్, సీనియర్ న్యాయవాదులు మాణిక్ రాజు,చిన్న్య నాయక్, ఆశ నారాయణ, రవి ప్రసాద్,పోలీస్ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంక్, భీమా కంపెనీల అధికారులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ. 25 లక్షల సొంత నిధులతో సీసీ రోడు నిర్మాణం అభినందనీయం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీరంగూడ రాఘవేంద్ర కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయ రోడ్డు పనులకు శంకుస్థాపన
- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ సేవాతత్పరతను కొనియాడిన ఎమ్మెల్యే, కాలనీవాసులు







పటాన్ చేరు సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి :

ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతూ, సమాజ హితం కోసం సొంత నిధులు వెచ్చించే నాయకులు సమాజానికి ఆదర్శప్రాయులని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లే 300 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తన సొంత నిధులు రూ. 25 లక్షలు కేటాయించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నందారం నరసింహ గౌడ్‌తో కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి సొంత జేబునుంచి రూ. 25 లక్షలు వెచ్చించి రోడ్డు నిర్మించడం ఆషామాషీ వ్యవహారం కాదని కొనియాడారు. నందారం నరసింహ గౌడ్ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ముందుంటారని ప్రశంసించారు. కేవలం రోడ్ల నిర్మాణమే కాకుండా, కాలనీలలో వినాయక మండపాల షెడ్ల నిర్మాణం మొదలుకొని పలు ప్రజాహిత, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతుగా భారీ ఆర్థిక సహకారాన్ని అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. నందారం నరసింహ గౌడ్, వారి కుటుంబ సభ్యులపై భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

అనంతరం రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు మల్లేష్, కాలనీవాసులు మాట్లాడుతూ... తమ కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయ రోడ్డు అధ్వానంగా ఉండి భక్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నందారం నరసింహ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన ఏమాత్రం సంకోచించకుండా రూ. 25 లక్షల సొంత నిధులతో 300 మీటర్ల సీసీ రోడ్డు వేయించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమన్నారు. అడిగిన వెంటనే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించిన నరసింహ గౌడ్‌కు కాలనీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ కాలనీ అభివృద్ధిపై ఇంతటి శ్రద్ధ కనబరుస్తున్న ఆయనకు, వారి కుటుంబ సభ్యులకు ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కాలనీవాసులు ఆశీస్సులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రాఘవేంద్ర కాలనీ కమిటీ ప్రతినిధులు, మహిళలు,యువకులు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# రూ.6 లక్షల సొంత నిధులతో దేవాలయ షెడ్ నిర్మించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్ చేరు సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి :

- షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి హామీ

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు తన దైవభక్తిని చాటుకున్నారు. నిరంతరంప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో నూతన దేవాలయాలు నిర్మిస్తూ తన భక్తిభావాన్ని చాటుకుంటున్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని మండే మార్కెట్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ఆవరణలో 6 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన షెడ్డును శనివారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. భక్తులు, ఆలయానికి వచ్చే ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా షెడ్డును నిర్మించినట్లు పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టి మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. గతంలోనూ ఆలయం సాలహారం నిర్మాణానికి రెండు లక్షల రూపాయలనిధులు అందించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్



నరసింహ గౌడ్, ఆలయ కమిటీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు బాలరాజు, గోపాల్, ప్రమోద్ రెడ్డి, కృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో 'ఛలో హన్మకొండ'

- ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి
- వార్షికోత్సవాల గోడపత్రిక విడుదల.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 12 (మన మీ వార్త)

దేశ స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో మరియు మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఏకైక జాతీయ విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్). ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ మహాసభలను సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో హన్మకొండ జిల్లా వేదికగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని పుట్ట లక్ష్మణ్ తెలియజేసారు. శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో కార్యాలయం ముందు వార్షికోత్సవాల "గోడ పత్రికను" విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ..చదువు - పోరాటం: "చదువు! పోరాడు!!" అనే నినాదంతో విద్యార్థి లోకం పక్షాన నిలబడి పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్, 90 ఏళ్ల ఘనమైన చరిత్రను పూర్తి చేసుకుంటోంది. సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో హన్మకొండ వేదికగా జరిగే ఈ వార్షికోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, , మేధావులు మరియు పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. పేదవాడు చదువుకోవాలంటే లక్షల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి వచ్చింది. పాలకుల విధానాల వలన దేశవ్యాప్తంగ ఉన్న బడుగు , బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా, మోసపూరిత మాటలతో.. తమ పబ్బం గడుపు



కొంటున్నాయి. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ విద్యకు సరైన నిధులు కేటాయించకుండా, వసతులు కల్పించకుండా పేద, మధ్య తరగతి విద్యార్థుల పట్ల వారి భవిష్యత్తు పట్ల తమ వంతు సహకారాన్ని, ప్రోత్సహాన్ని అందించకుండా సవతి తల్లి ప్రేమనుప్రదర్శిస్తున్నాయి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 10ం2ం3 కి బదులుగా 5ం3ం3ం4 నూతన జాతీయ విద్యా విధానం తీసుకవచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారు. విద్యార్థులకు స్ఫూర్తి అయిన పూలే, భగత్ సింగ్, అంబేద్కర్, పెరియార్, నారయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను, డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలనుంచి తొలగించి బ్రిటీష్ వారికి తొత్తుగా వ్యవహరించిని సావర్కర్ జీవిత చరిత్రలను చేర్చి, దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారు. బాల్యం నుంచే విద్యార్థుల మెదుడుల్లోకి మతతత్వ భావజాలాన్నీ నింపుతున్నారు. విద్యార్థుల మధ్య మత విభజన చేయడానికి హిజాబ్ వంటి అంశాలతో రెచ్చగొడుతున్నారు. జోతిష్యం, వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థులలో మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తున్నారు. విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పేరుతో పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు. మెడికల్ ఎంట్రన్స్ (నీట్) ను ప్రాంతీయ భాషలలో నిర్వహించక పోవడం వలన దక్షణాదిన ప్రతిభవున్న విద్యార్థులు సైతం నీట్ లో అర్హత సాధించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పరీక్ష పేపర్లు లీకుల వల్ల లక్షలాది మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, భోదనేతర సిబ్బంది. లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గురుకులాల్లో, సాంఘీక సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా, విద్యార్థి మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలోలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయడం లేదు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయలు దోచుకుంటూ విద్యా దోపిడి చేస్తూ విద్యను వ్యాపారమయంగా మార్చారని ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం అమలు కావడంలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల కబంద హస్తాల్లో ఉంటూ వారు చేస్తున్న ఫీజుల దోపిడి పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఆసరగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని తెలియజేసారు. ఈ వార్షికోత్సవాల్లో విద్యారంగంలో ఎదురవుతున్న సవాళ్లు, విద్యార్థుల సమస్యలు మరియు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, జిల్లా నాయకులు దుర్గాప్రసాద్ , శ్రీకాంత్ , గణేష్ , కృపాకర్ ,వెంకట్ , రాము తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ కన్వీనర్ గా ఉప్పరి విజయ్

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబరు12( మన మీ వార్త):-

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ నూనెముంతల రవీందర్ గౌడ్ పాల్గొని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ కన్వీనర్ గా ఉప్పరి విజయ్ ని నియమించారు. చెంగిచెర్ల, బోడుప్పల్ రెండు డివిజన్లకు ఉప్పరి విజయ్ ని కన్వీనర్ గా తీర్మానం చేశారు. అదేవిధంగా మరికొంత మంది సభ్యులను బోడుప్పల్ బాగ్ కో-కన్వీనర్లుగా నియమించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ బల్ల స్వప్న, సిలివేరు శంకర్, దేవరకొండ వెంకటాచారి, బజార్ కిరణ్ గౌడ్, రాసాల మహేష్ యాదవ్, దొంతి నవీన్ ముదిరాజ్, బోడుప్పల్ బాగ్ కో కన్వీనర్లుగా ఆసర్ల బీరప్ప, పొడిశెట్టి ప్రేమ్ కుమార్, కలకొండ సత్యం బారి, నూకల సాయి నరేందర్, ఎస్ఎం ప్రగతి, నర్సింగ్ నాయక్, గొల్లపుడి శ్రీనివాసరావు, వికాస్ గౌడ్, జడిగే మురళి యాదవ్, గద్ద తిరుపతి యాదవ్,పారిపెల్లి



రాజేష్, జక్క అరుణ్ కుమార్, గడ్డి రమేష్, కొత్త శివ యాదవ్ తదితరులు నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో చినింగళ్ళ అనిల్ చారిసంతోష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, అధికారులకు, వినాయక మండపనిర్వాహకులకు సమన్వయపరుస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని వారు నిర్ణయించారు.

## గణేష్ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ నగరంలో వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గణేష్ మండలి నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగర మేయర్ కూరగాయల ఉమారాణి, ఏసీపి ప్రకాష్, 2వ టౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ యాదగిరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ గణేష్ మండలి నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని, పోలీసు అధికారులు ఇచ్చే మార్గదర్శకాలను పాటించాలని కోరారు. పోలీసు అధికారులు కూడా ఉత్సవాల సమయంలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ధ్వని వ్యవస్థల పరిమితులు, ఇతర నిబంధనల గురించి మండలి నిర్వాహకులకు వివరించారు. అందరూ సహకారంతో ఉత్సవాలు విజయవంతంగా జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఏఎస్ఐలు, కానిస్టేబుళ్ల,వివిధ గణేష్ మండలి నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ కన్వీనర్ గా ఉప్పరి విజయ్ నియామకం



బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 12 (మన మీ వార్త)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ నూనెముంతల రవీందర్ గౌడ్ పాల్గొని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ కన్వీనర్ గా ఉప్పరి విజయ్ ని నియమించారు. చెంగిచెర్ల, బోడుప్పల్ రెండు డివిజన్లకు ఉప్పరి విజయ్ ని కన్వీనర్ గా తీర్మానం చేశారు. అదేవిధంగా మరికొంత మంది సభ్యులను బోడుప్పల్ బాగ్ కో- కన్వీనర్లుగా నియమించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ బల్ల స్వప్న, సిలివేరు శంకర్, దేవరకొండ వెంకటాచారి, బజార్ కిరణ్ గౌడ్, రాసాల మహేష్ యాదవ్, దొంతి నవీన్ ముదిరాజ్,బోడుప్పల్ బాగ్ కో కన్వీనర్లుగా ఆసర్ల బీరప్ప, పొడిశెట్టి ప్రేమ్ కుమార్, కలకొండ సత్యం బారి, నూకల సాయి నరేందర్, ఎస్ఎం ప్రగతి, నర్సింగ్ నాయక్, గొల్లపుడి శ్రీనివాసరావు, వికాస్ గౌడ్, జడిగే మురళి యాదవ్, గద్ద తిరుపతి యాదవ్,పారిపెల్లి రాజేష్, జక్క అరుణ్ కుమార్, గడ్డి రమేష్, కొత్త శివ యాదవ్ తదితరులు నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో చినింగళ్ళ అనిల్ చారిసంతోష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, అధికారులకు, వినాయక మండపనిర్వాహకులకు సమన్వయపరుస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని వారు నిర్ణయించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 12 (మన మీ వార్త)



మండలంలోని రాచాపూర్ గ్రామానికి చెందిన జంబుగా చిన్న పోసులు అనే వ్యక్తి వయసు 50 సంవత్సరాలు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ముదిరాజ్ కులానికి చెందిన తను శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంట్లో దూలానికి తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గత సంవత్సరం తన భార్యని యాక్సిడెంట్లో కోల్పోయి అప్పటినుంచి తాగుడికి బానిసై పని సరిగ్గా చేయక అప్పులు చేసి అవి కట్టే లేక మరి ఒంటరితనానికి లోనై తన జీవితం మీద విరక్తి చెంది ఉరివేసుకున్నాడని, తన కూతురు రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణి పేర్కొన్నారు.

# కౌకూర్‌లో ప్రజా విజయం:

- మోడల్ మార్కెట్ భవనానికి ఎక్సైజ్ స్టేషన్ కేటాయింపు రద్దు

**కౌకూర్ సెప్టెంబర్ 12: (వార్త ప్రతినిధి) :**కౌకూర్ ప్రజల సుదీర్ఘ పోరాటానికి, ప్రజా ప్రయోజనాలకు ఎట్టకేలకు విజయం లభించింది. కౌకూర్ మోడల్ మార్కెట్ భవనానికి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ స్టేషన్ కోసం చేసిన కేటాయింపును రద్దు చేస్తూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (కీసర సర్కిల్-01) డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు (లేఖ నం.193/డీసీ /కేసీ / ఏం ఏం సి /2026, తేది: 07.09.2026) జారీ చేశారు.

ఈ ఉత్తర్వుల ప్రతిని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తమ బృందంతో కలిసి మాజీ ఎమ్మెల్యే, ప్రజా నాయకులు మైనంపల్లి హనుమంత్ రావుకు అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**మైనంపల్లి చొరవతోనే రద్దు:**

కౌకూర్ ప్రజల భవిష్యత్తు, మున్సిపల్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కేటాయింపును రద్దు చేయించడంలో మైనంపల్లి హనుమంత్ రావు కీలక పాత్ర పోషించారు. ప్రజా ఆస్తిని ప్రజలకే కేటాయించాలని ఆయన స్వయంగా ఎక్సైజ్ శాఖ మంత్రి, మల్కాజిగిరి జోనల్ కమిషనర్, కీసర డిప్యూటీ



కమిషనర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారు. ఆయన నిరంతర కృషి, మద్దతు వల్లనే ఈ ఉత్తర్వు సాధ్యమైందని తుడిమెళ్ల మల్లికార్జున్ వెల్లడించారు.

ప్రజా సేవలకు అందుబాటులోకి భవనం:

ఈ ఉత్తర్వుతో కౌకూర్ మోడల్ మార్కెట్ భవనం ఇకపై ప్రజల సంక్షేమానికి అందుబాటులోకి రానుంది. భవిష్యత్తులో ఈ స్థలంలో:

పల్లె దవాఖాన బస్తీ దవాఖాన

ఏం ఏం సి వార్డ్ కార్యాలయం

ఇతర మున్సిపల్ మరియు సేవారంగ కార్యకలాపాలు నిర్వహించనున్నారు.

ఈ సమస్యపై నిరంతరం గళమెత్తిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియా ప్రతినిధులకు, ఉద్యమానికి మద్దతు తెలిపిన ప్రజలందరికీ మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి మైనంపల్లి మార్గదర్శకత్వం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోమరం అంజి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ చందా ఆర్కే ఫంక్షన్ హాల్ లోశాంతి కమిటీ సమావేశం

- ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వినాయక మండపాలు ఏర్పాటు చేయాలి
- నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి: లక్ష్మణ్ చందా ఎస్సై శ్రావణి

లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త)



మండలంలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై శ్రావణి మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శనివారం ఆర్కే ఫంక్షన్ హాల్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మండపాల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మండపాల నిర్వాహకులు పోలీసుల వెబ్‌సైట్ పోర్టల్‌లో మండపాల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున బ్రిడ్జి వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.

నిమజ్జనం సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తారని తెలిపారు. మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మరియు ఉప సర్పంచులు మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రజా బాటలో తక్షణ స్పందన-దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు ఏబి కేబుల్ లో పునరుద్ధరణ

లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 12 (మన మీ వార్త)




మండలంలోని మునిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించారు. ఇటీవల జరిగిన ప్రజా బాట కార్యక్రమంలో స్థానిక ప్రజలు విద్యుత్ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని ప్రమాదకరంగా మారిన ఏబి కేబుల్ ల వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోనని, ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల వినతులపై మరియు విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రతిపాదికన పనులను ప్రారంభించారు. దెబ్బతిన్న పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తామని ఏ ఈ మహేష్ హామీ ఇచ్చారు . సమస్యను గుర్తించిన వెంటనే స్పందించి రికార్డు సమయంలో విద్యుత్ స్తంభాలు కేబులను ఆధునికరించినందుకు విద్యుత్ శాఖ అధికారులకు ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా బాట కార్యక్రమం ద్వారా తమ సమస్యలు ఇంత వేగంగా పరిష్కారం కావడం పట్ల స్థానికుల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండప నిర్వాహకులకు సూచనలు:- సీఐ సైదులు

.........ప్రతి మండపానికి తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలి.

.........మండపాల వద్ద సీసీ కెమెరాలు, రాత్రి వేళల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలి.

..........-డీజే, మైకుల వినియోగంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించాలి.

........చందాల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడరాదు.

.......ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా మండప ఏర్పాట్లు ఉండాలి.

...........నిమజ్జనం సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలి, చిన్న పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.

జవహర్ నగర్, సెప్టెంబర్ 12 : (వార్త ప్రతినిధి)



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవరాత్రి ఉత్సవ మండప నిర్వాహకులకు సీఐ సైదులు పత్రికా సమావేశంలో కీలక సూచనలు చేశారు.అగ్ర పూజలకు అధిపతి గణనాధుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ సైదులు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఉత్సవాలకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

## లక్ష్యాన్ని ఎంచుకోని భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి.!

- విద్యార్థినులకు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి దుర్గ ప్రసాద్ పిలుపు



**మంచిర్యాల, సెప్టెంబర్ 12 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి ) :**విద్యార్థినులు కష్టపడి చదవడం కంటే ఇష్టంతో చదివి, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాత రాజుల దుర్గ ప్రసాద్ సూచించారు. శనివారం మంచిర్యాల ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థినులతో నేరుగా ముచ్చటించిన అధికారి.. చదువే భవిష్యత్తుకు బలమైన పునాది అని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థిని తనకు నచ్చిన రంగంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "ఇష్టంతో చదివితేనే విజయం మీ సొంతం.. లక్ష్యాన్ని చేరుకునే వరకు వెనుదిరగొద్దు" అంటూ విద్యార్థినుల్లో స్ఫూర్తి నింపారు. విద్యార్థినుల ప్రతిభను వెలికితీసేలా చదువుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారిణి డి.చందనతో పాటు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# AISF90వ వార్షికోత్సవాల గోడపత్రిక విడుదల.

- సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో 'ఛలో హన్మకొండ'
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబరు12( మనమీ వార్త):-** దేశ స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో మరియు మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఏకైక జాతీయ విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య AISF. ఈ సందర్భంగా AISF 90వ వార్షికోత్సవ మహాసభలను సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో హన్మకొండ జిల్లా వేదికగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని పుట్ట లక్ష్మణ్ తెలియజేసారు. శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో కారాలయం ముందు వార్షికోత్సవాల "గోడ పత్రికను" విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా

పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ..చదువు - పోరాటం: "చదువు! పోరాడు!!" అనే నినాదంతో విద్యార్థి లోకం పక్షాన నిలబడి పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్, 90 ఏళ్ల ఘనమైన చరిత్రను పూర్తి చేసుకుంటోంది.సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో హన్మకొండ వేదికగా జరిగే ఈ వార్షికోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, , మేధావులు మరియు పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. పేదవాడు చదువుకోవాలంటే లక్షల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి వచ్చింది. పాలకుల విధానాల వలన దేశవ్యాప్తంగ ఉన్న బడుగు , బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా, మోసపూరిత మాటలతో.. తమ పబ్బం గడుపుకొంటున్నాయి.విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ విద్యకు సరైన నిధులు కేటాయించకుండా, వసతులు కల్పించకుండా పేద, మద్య తరగతి విద్యార్థుల పట్ల వారి భవిష్యత్తు పట్ల తమ వంతు సహకారాన్ని, ప్రోత్సహాన్ని అందించకుండా సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయి.కేంద్రంలో మోడి ప్రభుత్వం 10o2o3 కి బదులుగా 5o3o3o4 నూతన జాతీయ విద్యా విధానం తీసుకవచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారు. విద్యార్థులకు స్ఫూర్తి అయిన పూలే, భగత్ సింగ్, అంబేద్కర్, పెరియార్, నారయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను, డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలనుంచి తొలగించి బ్రిటీష్ వారికి తొత్తుగా వ్యవహరించిని సావర్కర్ జీవిత చరిత్రలను చేర్చి, దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారు. బాల్యం నుంచే విద్యార్థుల మెదుడుల్లోకి మతతత్వ భావజాలాన్నీ నింపుతున్నారు. విద్యార్థుల మధ్య మత విభజన చేయడానికి హిజాబ్ వంటి అంశాలతో రెచ్చగొడుతున్నారు. జోతిష్యం, వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థులలో మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తున్నారు. విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పేరుతో పేద విదార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు. మెడికల్ ఎంట్రన్స్ (నీట్) ను ప్రాంతీయ భాషలలో నిర్వహించక పోవడం వలన దక్షణాదిన ప్రతిభవున్న విద్యార్థులు సైతం నీట్ లో అర్హత సాధించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పరీక్ష పేపర్లు లీకుల వల్ల లక్షలాది మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, భోదనేతర సిబ్బంది. లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గురుకులాల్లో, సాంఘీక సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా, విద్యార్థి మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలోలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయడం లేదు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయలు దోచుకుంటూ విద్యా దోపిడి చేస్తూ విద్యను వ్యాపారమయంగా మార్చారని ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం అమలు కావడంలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల కబంద హస్తాల్లో ఉంటూ వారు చేస్తున్న ఫీజుల దోపిడి పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఆసరగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటంఆడుతుందనితెలియజేసారు.

ఈ వార్షికోత్సవాల్లో విద్యారంగంలో ఎదురవుతున్న సవాళ్లు, విద్యార్థుల సమస్యలు మరియు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, జిల్లా నాయకులు దుర్గాప్రసాద్ , శ్రీకాంత్ , గణేష్ , కృపాకర్ ,వెంకట్ , రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే విషయంలో పరకాల ప్రజలను మరోసారి మోసం చేయొద్దు!

- గతంలోనే భూసేకరణ పూర్తి చేసిన ఇన్,ఔట్ పాయింట్లను
- పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మార్చే ప్రయత్నం ఎందుకు?

పరకాల ప్రతినిధి మన మీ వార్త పరకాల, సెప్టెంబర్ 12:

గ్రీన్‌ఫీల్డ్ హైవే ఇన్, ఔట్ పాయింట్ల విషయంలో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సభలో చేసిన వ్యాఖ్యలు పరకాల ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ విమర్శించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే పరకాల పట్టణానికి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో హుజూరాబాద్ రోడ్డులో (సర్వీస్ రోడ్లను) ఇన్, ఔట్ పాయింట్ లను ఏర్పాటు చేయడానికి గతంలోనే ప్రభుత్వం, గ్రీన్‌ఫీల్డ్ హైవే సిబ్బంది నిర్ణయించారు.

అందుకు సంబంధించి భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, సుమారు 360 అడుగుల వెడల్పుతో భూసేకరణ కూడా జరిగింది.

ఇప్పటికే భూసేకరణ జరిగిన ఇన్ ఔట్ పాయింట్‌ను మార్చడం వెనుక అంతర్యం ఏమిటి?

పరకాల పట్టణానికి అత్యంత సమీపంలో ఉండి ప్రజలకు, వ్యాపారులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ఇన్ పాయింట్, ఔట్ పాయింట్ రోడ్డును మలకపేట రోడ్డుకు మార్చాలని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడటం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని గాజుల నిరంజన్ అన్నారు.

**ఇది అవగాహన రాహిత్యమా?**

లేక పరకాల పట్టణ ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నమా?

అని ఆయన ప్రశ్నించారు.

గతంలోనే భూసేకరణ చేసి, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించిన ప్రాంతాన్ని పక్కనపెట్టి, ఇప్పుడు కొత్తగా మలకపేట రోడ్డుకు మార్చాలని మాట్లాడటం పరకాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఆయన అన్నారు.



పరకాలకు గతంలో అన్యాయం చేసింది ఎవరు?

గతంలో అధికారంలో ఉన్న మీ ప్రభుత్వ హయాంలోనే పరకాలకు తీవ్ర అన్యాయం జరిగింది.

చారిత్రక నేపథ్యం, ప్రజల ఆకాంక్షలు ఉన్నప్పటికీ పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయకుండా భూపాలపల్లి జిల్లాను ఏర్పాటు చేసి పరకాల ప్రజల ఆశలను దెబ్బతీసిన నేతలు, ఈరోజు పరకాల అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

అప్పుడు పరకాల ప్రజల ఆకాంక్షలు ఎందుకు పట్టించుకోలేదు?

పరకాల జిల్లా కోసం ప్రజలు చేసిన పోరాటాలను ఎందుకు గౌరవించలేదు?

ఇప్పుడు పరకాలపై ప్రేమ ఒలకబోస్తూ సభల్లో ప్రకటనలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనం తప్ప మరేమైనా ఉందా?

అని గాజుల నిరంజన్ ప్రశ్నించారు.

పరకాల ప్రజలు ఇక మోసపోరు

పరకాల పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఇప్పటికే భూసేకరణ జరిగిన గ్రీన్‌ఫీల్డ్ హైవే పాయింట్లను మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని, పరకాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్న ప్రస్తుత ఇన్ పాయింట్, ఔట్ పాయింట్ పాయింట్లపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అభివృద్ధి పేరుతో పరకాల ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

పరకాల అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, గతంలో జరిగిన అన్యాయాలకు సమాధానం చెప్పాలి.

ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను రాజకీయ ప్రయోజనాల కోసం మార్చే ప్రయత్నాలు మానుకోవాలి.

భారతీయ జనతా పార్టీపరకాల పట్టణ శాఖ

## పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలేవి..?

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి లేకుంటే విధుల బహిష్కరణ

ప్రజా హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరిక



**వికారాబాద్** : వికారాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రజా హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరించారు. కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దోర్నాల మల్లేశం మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులతో నిరంతరం శ్రమ చేయించుకుంటూ, వారికి చెల్లించాల్సిన వేతనాలను మాత్రం నిలిపివేయడం సరికాదన్నారు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయకపోతే పారిశుద్ధ్య కార్మికులతో కలిసి విధులను బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.

## దుర్వాసన తట్టుకోలేకపోతున్నా జవహర్ నగర్ ప్రజలు....

జవహర్ నగర్ సెప్టెంబర్ 12: (వార్త ప్రతినిధి) :



నేను ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఇక్కడ డంపింగ్ యార్డ్ అనేది లేదు. కానీ నా కళ్ల ముందే చూస్తుండగానే... అది క్రమంగా పెరుగుతూ తిరుపతి కొండలను తలపించే స్థాయికి చేరుకుంది!

ఇలా జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు.

కానీ నేడు... అది ఎంతో ఎత్తుకు ఎదిగిపోయింది.

- ఈ డంపింగ్ యార్డ్ ఇంతలా పెరగడానికి కారణం ఎవరు?
- ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రభావం పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు?
- మన ఓట్లతో గెలిచిన నాయకులు ఈ సమస్యపై ఎందుకు స్పందించడం లేదు? ప్రజల ఓటు కేవలం గెలిపించడానికి కాదు...

ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యతను అప్పగించడానికి.

ఇకనైనా ప్రజలే ఆలోచించాలి.

మన మంచి--చెడులను చూసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా కాపాడే నాయకుడిని ఎన్నుకోవాలి. ప్రజల శ్రేయస్సు కోరే నాయకత్వం కావాలి...

ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకత్వం కావాలి.

ఎవరిని ఎన్నుకోవాలో... ఇక నిర్ణయించాల్సింది ప్రజలే!

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 2026ను భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అధికారికంగా ప్రారంభించారు. సందర్భంగా మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారం దిశగా బాధ్యతలు తీసుకునేందుకు భారత్? సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని ప్రధాని ఉద్ఘాటించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుపరచడానికి 10 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రధాని మోదీ ప్రతిపాదించారు.

"మీ అందరికీ స్వాగతం పలకడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రధాన్యతలు. వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఈ దార్శనికతను దృష్టిలో ఉంచుకొని, 350 కిపైగా సమావేశాలు నిర్వహించాం. సుమారు 30 నగరాల్లో మీ బృందాలకు స్వాగతం పలికే అ వకాశం మాకు లభించింది. బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ఇందులోని సభ్యదేశాల ప్రజలకు మనం భరోసా కల్పించాలి. పరస్పర సహకారంతో బ్రిక్స్ దేశాలు మరి అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా అంతర్జాతీయ సమస్యలకు మనం పరిష్కారం చూపించాల్సి ఉంది. మనం వేసే ప్రతి అడుగులో మానవాభివృద్ధే కాలం కావాలి. అంతేకాదు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా సంస్కరణలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్షణలను పరిష్కారం చూపించాలి. ఇందుకోసం మనం ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. అలాగే ఏఐ, సైబర్ స్పేస్?, బయోటెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలి. అంతేకాదు గ్లోబల్ సౌత్ దేశాలకు దిశానిర్దేశం చేయాలి' అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు!**

"మనం బ్రిక్స్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. మానవ జీవితంలో 20ఏళ్ల వయస్సు అనేది పరిణితి, బాధ్యతతో కూడిన ఒక కొత్త దశకు నాంది పలుకుతుంది. ఇది బాధ్యతలు, ఆకాంక్షలతో ముడిపడే, సామర్థ్యాలను కొత్త దిశను కనుగొనే దశ. నేడు బ్రిక్స్ కూడా సరిగ్గా ఇలాంటి పరిణితి చెందిన దశలోనే ఉంది.



మనం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మన విధానం ఎవరికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలుపుకుపోవడమే మన లక్ష్యం. ఇప్పుడు బ్రిక్స్? దేశాల ఐక్యతను, ఏకాభిప్రాయాన్ని ప్రపంచ వేదికపై స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది."

**సంస్కరణలు చేపట్టాల్సిందే!**

రానున్న 20 ఏళ్ల కోసం ఒక సరికొత్త, ప్రతిష్ఠాత్మకమైన ఎజెండాను రూపొందించాలని ప్రధాని మోదీ బ్రిక్స్? దేశాలకు పిలుపునిచ్చారు. "బ్రిక్స్ అధ్యక్ష పదవి ఏటా మారుతున్నప్పటికీ, అది మన సంస్థాగత వేగానికి ఆటంకం కలగకూడదు. ఇందుకోసం మన ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థను (ట్రోయ్కా-ఁతీశీఱఝ ఖతీఈఝఅస్త్రవఎవత్) ఏర్పాటు చేయాలి. దీని వల్ల ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కలుగుతుంది. అలాగే ప్రతి నిర్ణయానికి సంబంధించిన నోడల్ పాయింట్, కాలపరిమితి, పని ఎంత వరకు వచ్చిందో రికార్డు చేయడానికి ఒక సురక్షితమైన రిపోజిటరీ (డిజిటల్ స్టోరేజ్)ని ఏర్పాటు చేయాలి" అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ మరింత బలోపేతం**

"బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రపంచ సంస్కరణల కోసం మనం ఒక మార్గాన్ని కూడా సుగమం చేయాలి. ప్రస్తుత ప్రపంచ పాలనా విధానం (గ్లోబల్ గవర్నెన్స్) నిర్మాణం ఒక పిరమిడ్?లా ఉంది. అధికారం, నిర్ణయాధికారాలు కేవలం పైనున్న కొన్ని దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కింది శ్రేణిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితమవుతున్నప్పటికీ, వాటిని మార్చగల శక్తి వాటికి లేదు. అందుకే ఈ పద్ధతి మారాలి. ఇందుకోసం సంస్కరణలు చేపట్టాలని" మోదీ పేర్కొన్నారు.

**ఉమ్మడి ప్రకటన**

కాగా, ఈ రోజు బ్రిక్స్ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి ప్రకటన చేయనున్నాయి. శనివారం జరిగిన సుదీర్ఘమైన చర్చల తర్వాత బ్రిక్స్ దేశాలు ఓ ఏకాభిప్రాయానికి వచ్చాయి. పలు వివాదాస్పద అంశాలపై భేదాభిప్రాయాలు వ్యక్తమయినప్పటికీ, భారత్? నిరంతర చర్చలు, సంప్రదింపుల ద్వారా సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ప్రాంతీయ, భౌగోళిక, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, వారంతా ఒకే వేదికపైకి వచ్చి ఈ ఉమ్మడి ప్రకటనకు అంగీకరించేలా చేయడంలో భారత్ విజయం సాధించింది.

# దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

సభ్యదేశాల ఆమోదంతో బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను శనివారం ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారు. భారత్ దౌత్యం ఫలితంగా, విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు అరబ్ దేశాలైన ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా ఆమోదం తెలిపడం విశేషం. ఈ ప్రకటనకు ముందు జరిగిన చర్చలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగాయి. ఎందుకంటే ప్రారంభంలో ఇరాన్, యూఏఈలు కఠిన వైఖరి అవలంభించాయి. బ్రిక్స్ అనేది పూర్తిగా ఏకాభిప్రాయంతో నడిచే కూటమి, కనుక ఏ ఒక్క సభ్యదేశం వ్యతిరేకించినా సరే ఉమ్మడి ప్రకటన నిలిచిపోతుంది. ఇలాంటి తరుణంలో భారత్ అద్భుతమైన దౌత్య విజయం సాధించింది. శనివారం జరిగిన బ్రిక్స్ కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ ఏకాభిప్రా యంతో ఒక జాయింట్ డిక్లరేషన్‌ను ఆమోదించాయి. పశ్చిమాసియా సంక్షోభం విషయంలో ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నప్పటికీ, తెరవెనుక జరిగిన వరుస చర్చల ఫలితంగా ఈ ప్రతిష్టంభనకు తెరపడింది. దీనితో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఈ జాయింట్ డిక్లరేషన్ ఆమోదం పొందినట్లు తాజాగా అధికారికంగా ప్రకటించారు.

**పాత వ్యవస్థలు ఇక పనికిరావు!**

ఈ బ్రిక్స్ సదస్సు ప్రారంభ సెషన్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్?తో కరచాలనం చేస్తూ కనిపించారు. సదస్సు ముగింపు ఉపన్యాసంలో మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మారుతున్న ప్రపంచాన్ని పాతపడిపోయిన వ్యవస్థలు నడపలేవు. నేటి చర్చల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. ప్రాతినిధ్యం, స్పందన, నియమ నిబంధనల రూపకల్పనలో కచ్చితంగా సంస్కరణలు అవసరం. అలాగే భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో, వాటి నియంత్రించే నిబంధన రూపకల్పనలో గ్లోబల్ సౌత్? దేశాలకు సమాన భాగస్వామ్యం ఉండాలని మేము నొక్కి చెప్పాము. నిర్ణయాలకు, వాటి ఫలితాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని- భాగస్వామ్యం, ఉమ్మడి కార్యాచరణ ద్వారా మాత్రమే పూడ్చగలం. ఈ రోజు ఆమోదించిన దిల్లీ డిక్లరేషన్? మన ఉమ్మడి సంకల్పానికి ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను ఆచరణాత్మక ఫలితాలుగా మార్చవలసిన బాధ్యత ఇప్పుడు మనందరిపైనై ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.

**డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం**

వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

# ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

భారత ఎన్నిక వ్యవస్థపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని అన్నారు. ఓటర్ల జాబితాల తయారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ ధ్రువీకరణ జరుగుతోందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారని, అందుకే ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో భారత్‌ది ఒకటని పేర్కొన్నారు. గుజరాత్ యూనివర్సిటీలోని అటల్ కలాం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్లతో పరస్పర సమావేశం కార్యక్రమంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానేనని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాజకీయ పార్టీలు, వారి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని అన్నారు. లేని వారు, వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు మరణించిన వారు, డూప్లికేట్ నమోదులు, విదేశీయుల పేర్లు వంటి అంశాలను గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు లభించిన వెంటనే వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియపై బీఎల్ఓలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. బీఎల్ఓలు తమ ప్రాంతాల్లోని ఓటర్ల



ఇళ్లకు వెళ్లి నేరుగా వివరాలను సేకరించి, అవసరమైన సమాచారాన్ని ధ్రువీకరిస్తున్నారని తెలిపారు. తగిన పత్రాల సమర్పణ, వివరాల మ్యాపింగ్, అవసరమైన చోట విచారణ వంటి ప్రక్రియల ద్వారా ఓటర్ల జాబితాల కచ్చితత్వాన్ని పెంచుతున్నట్లు వివరించారు.

**ఈవీఎం, వీవీప్యాట్‌లపైనా ధ్రువీకరణ**

పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను ఈవీఎం, వీవీప్యాట్ తనిఖీలు కీలకమని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్? పోలింగ్ నిర్వహించి యంత్రాల పనితీరును పరిశీలిస్తారని చెప్పారు. పోలింగ్ పూర్తైన తర్వాత ఈవీఎంల్లో నమోదైన ఫలితాలకు సంబంధించిన ప్రక్రియను కూడా అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలోనే పూర్తి చేస్తారని వివరించారు అవసరమైన పత్రాలపై వారి సమక్షంలో సంతకాలు తీసుకుంటారని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలోనూ పలు దశల్లో ధ్రువీకరణ ఉంటుందని సీఈసీ వెల్లడించారు. ఈవీఎంలలో నమోదైన ఓట్ల సంఖ్యను ఫామ్-17సీలో పేర్కొన్న ఓట్ల వివరాలతో అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో సరిపోల్చుతారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశలో అభ్యర్థులు, వారి ప్రతినిధులకు పరిశీలించే అవకాశం ఉండటం వల్లే వ్యవస్థ పారదర్శకంగా కొనసాగుతోందని వివరించారు.

**ఓటర్ల జాబితాల స్వచ్ఛతకు ప్రత్యేక చర్యలు**

ఓటర్ల జాబితాల స్వచ్ఛత, కచ్చితత్వాన్ని కాపాడేందుకు ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపడుతోందని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. బీఎల్ఓలు తమకు సమయం దొరికినప్పుడల్లా సంబంధిత ప్రాంతంలోని ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. అర్హులైన యువ ఓటర్ల పేర్లను చేర్చేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. దేశ ప్రజాస్వామ్యానికి ఇది అందించగల గొప్ప సేవల్లో ఒకటని అన్నారు.

**యువతకు 'ఈసీఐనెట్'పై అవగాహన**

అహ్మదాబాద్‌లో జరిగిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ అండ్ ఈసీఐనెట్' ఐదో ప్రాంతీయ సదస్సులోనూ సీఈసీ పాల్గొన్నారు. యువతలో ఎన్నికల అవగాహన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంపై ఈ సమావేశంలో చర్చించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రజలకు ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకునే విషయంలో సహకరించాలని జ్ఞానేశ్ కుమార్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు యువతలో ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

బ్రిక్స్ వేదికగా భారత్ తన దౌత్య బలాన్ని మరోసారి చాటుకోవాలని కాంగ్రెస్ కోరింది. ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో భారత్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బ్రిక్స్ సదస్సు ప్రారంభమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పలు సూచనలు చేసింది. సంక్షోభ సమయాల్లో భారత్ నమ్మకమైన, నిర్మాణాత్మక భాగస్వామిగా నిలవాలని కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల విభాగం చీఫ్ సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. భారత్ గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రత్యేకమైన దౌత్య స్థానం కలిగి ఉండేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇప్పుడు ఆ స్థానం, దౌత్యపరమైన ప్రభావాన్ని తిరిగి సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించింది. గ్లోబల్ సౌత్‌కు భారత్ గొంతుకగా ఉంటుందని చెప్పడం మాత్రమే కాకుండా అందుకు తగ్గట్టుగా చర్యలు కూడా ఉండాలని ఖుర్షీద్ అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ తెలిపింది. ముఖ్యంగా బ్రిక్స్ సభ్య దేశమైన ఇరాన్‌పై జరిగిన దాడుల విషయంలో భారత్ వైఖరిపై కొన్ని వర్గాల్లో అనుమానాలు ఉన్నాయని పేర్కొంది. ఆ అనుమానాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరింది. పశ్చిమాసియా యుద్ధంలో భారత్ దౌత్యపరమైన పాత్ర పరిమితంగా ఉందని విమర్శించింది. బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడంలో కూడా ప్రభుత్వం తగినంత ప్రయత్నం చేయలేదని ఆరోపించింది. అదే సమయంలో దౌత్యపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొన్న బ్రిక్స్ వ్యవస్థాపక సభ్య దేశం దక్షిణాఫ్రికాకు భారత్ నుంచి మరింత మద్దతు ఉండాల్సిందని పేర్కొంది.

**బ్లాక్ రాజకీయాలకు దూరంగా!**

ప్రస్తుత బ్రిక్స్ సదస్సును భారత్ దౌత్య నైపుణ్యాన్ని చూపించేందుకు ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ సూచించింది. సభ్య దేశాల మధ్య ఐక్యత పెంచాలి కానీ బ్రిక్స్‌ను మరో అంతర్జాతీయ బ్లాక్‌గా మార్చే రాజకీయాలకు దూరంగా ఉండాలని పేర్కొంది. ప్రపంచ వ్యవస్థలో విభేదాలు పెరుగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ కోరింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారం, సరఫరా వ్యవస్థలు, అనుసంధానం వంటి అంశాల్లో భారత్ ముందుండాలని సూచించింది. భారత్ తన ప్రయోజనాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు న్యాయమైన ప్రపంచ వ్యవస్థ కోసం పనిచేసే దేశాలకు నమ్మకమైన భాగస్వామిగా ఉండాలని కాంగ్రెస్ తెలిపింది. గ్లోబల్ సౌత్, గ్లోబల్ నార్త్ మధ్య భారత్ ఒక విశ్వసనీయమైన వారధిగా వ్యవహరించాలని పేర్కొంది. బ్రిక్స్ దేశాలు ప్రపంచ వస్తు వాణిజ్యంలో 19.6 శాతం వాటా కలిగి ఉన్నాయని ఖుర్షీద్ తెలిపారు. అయితే బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్య సంబంధాలు సమతూకంగా లేవని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ ఉపయోగించుకోవాలని సూచించారు. భారత వస్తువులు, సేవలకు మరింత మార్కెట్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. ఇతర దేశాల్లో భారత కంపెనీలు ఎదుర్కొంటున్న వాణిజ్య అడ్డంకులను తగ్గించాలని పేర్కొంది. అదే సమయంలో భారత సంస్థలకు పోటీ చేసేందుకు న్యాయమైన, స్పష్టమైన అవకాశాలు కల్పించాలని సూచించింది. బ్రిక్స్ పే వ్యవస్థపై జరుగుతున్న ప్రయత్నాలను కాంగ్రెస్ స్వాగతించింది. సరఫరా వ్యవస్థలు, అనుసంధానంపై కూడా సభ్య దేశాల మధ్య ఒప్పందాలు కుదరాలని కోరింది. 2014లో ఏర్పాటు చేసిన కాంటింజెంట్ రిజర్వ్ అరేంజ్‌మెంట్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని సూచించింది. ఇందులో భారత్ 18 బిలియన్ డాలర్ల నిధులకు హామీ ఇచ్చిందని ఖుర్షీద్ గుర్తు చేశారు.

**ఐరాసలో శాశ్వత సభ్యత్వం**

భారత్ దీర్ఘకాలంగా కోరుతున్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి బ్రిక్స్ దేశాల మద్దతు పొందేందుకు ప్రయత్నించాలని కాంగ్రెస్ తెలిపింది. 2021లో భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో తీసుకున్న నిర్ణయాల ముందుకు వెళ్లేలా చూడాలని కోరింది. అంతేకాదు బ్రిక్స్ సదస్సులో ఏం చర్చించారు? ఏ నిర్ణయాలు తీసుకున్నారు? అనే విషయాలను దేశ ప్రజలకు వివరించేందుకు ప్రధాని మోదీ ప్రెస్‌మీట్ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు భారత్ అంతర్జాతీయ వ్యవహారాల్లో స్వతంత్ర వైఖరితో వ్యవహరించిందని కాంగ్రెస్ పేర్కొంది. పశ్చిమాసియా, దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటం, వలస పాలనకు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న వైఖరిని ఇందుకు ఉదాహరణలుగా చూపింది. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, ప్రపంచ వేదికపై నైతిక నాయకత్వం, వ్యూహాత్మక స్పష్టతను చూపించాల్సిన సమయం ఇదేనని కాంగ్రెస్ పేర్కొంది. బ్రిక్స్‌ను భద్రత, ఆర్థికాభివృద్ధి, సమానత్వం కోసం మరింత ప్రభావవంతమైన వేదికగా మార్చేందుకు భారత్ కీలక పాత్ర పోషించాలని కోరింది

## ముంబయి ఉగ్రదాడుల సూత్రధారిపై మళ్లీ నాన్ బెయిలబుల్ వారెంట్



ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి, లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌పై మరోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడిగా ఉన్న హఫీజ్ సయీద్ ప్రస్తుతం పాకిస్థాన్‌లోనే ఉన్నాడని జాతీయ దర్యాప్తు సంస్థ జమ్మూలోని ప్రత్యేక కోర్టుకు తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు ఆయుధాలు, డబ్బు, ఆదేశాలు అందిస్తున్నాడని ఆరోపించింది. హఫీజ్ సయీద్‌పై రెండు నెలల వ్యవధిలోనే జమ్మూలోని ప్రత్యేక చీ×ూ కోర్టు రెండోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 8న ఆ కేసును విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి ప్రేమ్ సాగర్, దర్యాప్తులో హఫీజ్ సయీద్ ప్రమేయం బయటపడిందని, అతడు ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటూ వారెంట్ జారీ చేశారు.

**కేసు అసలు ఎలా బయటపడిందంటే?**

ఈ ఏడాది ప్రారంభంలో శ్రీనగర్ శివార్లలోని పాండచ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మహమ్మద్ నఖీబ్ భట్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద చైనాలో తయారైన ఓ గ్రెనేడ్‌తో పాటు 15 లైవ్ రౌండ్లు లభించాయి. దీంతో బట్‌పొరాకు చెందిన మహమ్మద్ నఖీబ్ భట్‌పై కేసు నమోదు చేశారు. జకూరా పోలీస్ స్టేషన్‌లో అతడిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ఆయుధాల చట్టం, పేలుడు పదార్థాల చట్టం కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసుపై దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ కశ్మీర్‌లో పనిచేస్తున్న ఓ పెద్ద ఉగ్ర నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో లష్కరే తోయిబాతో పాటు దాని అనుబంధ సంస్థగా పేర్కొంటున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ తో సంబంధాలున్న పలువురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారు.

**హఫీజ్ సయీద్ పేరు ఎలా వచ్చింది?**

ఈ దర్యాప్తులోనే హఫీజ్ సయీద్ పేరు బయటకు వచ్చిందని చీ×ూ కోర్టుకు తెలిపింది. నిషేధిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబాకు హఫీజ్ సయీద్ అమీర్, చీఫ్, ఫౌండర్?గా వ్యవహరిస్తున్నాడని దర్యాప్తు సంస్థ పేర్కొంది. అరెస్టయిన పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులకు అతడితో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు హఫీజ్ సయీద్ పాకిస్థాన్ నుంచి సహాయం అందిస్తున్నాడని చీ×ూ ఆరోపించింది. ఆయుధాలు, నిధులు సమకూర్చడంతో పాటు ఉగ్రవాదులకు అవసరమైన ఆదేశాలను కూడా ఇస్తున్నాడని కోర్టుకు వివరించింది. అతడు పాకిస్థాన్‌లోనే ఉన్నాడని సమాచారం ఉందని, ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు దూరంగా ఉంటూ అరెస్టు నుంచి తప్పించుకుంటున్నాడని చీ×ూ తెలిపింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని సర్గోధాకు చెందిన వ్యక్తిగా హఫీజ్ సయీద్‌ను చీ×ూ తన దరఖాస్తులో పేర్కొంది.

# మేం కొత్తగా పెట్టిందేమీ లేదు

-మొదటిపేజీ తరువాయి

పబ్లిక్‌డొమైన్‌లో పెట్టాలని, కోర్టుకు కూడా కాపీ ఇవ్వాలని, అన్ని జిల్లాల్లో ఇవ్వాలని, 22ఏ జాబితా నుంచి భూములను తొలగించాలంటే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోర్టు సూచించింది. దీంతో కమిటీ ఏర్పాటు చేయడమే కాకుండా డిసెంబర్ 3, 2025న ఈ జాబితాను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం. అయితే, తక్కువ సమయం ఉన్నందున జీవో 121, ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన సమయంలో ఏ భూములు ఈ జాబితాలో ఉన్నాయో వాటిని అప్‌డేట్ చేయకుండా అదే కాపీని అప్‌లోడ్ చేశాం. స్వార్థం, స్వలాభం కోసం చేసింది కాదు. తప్పు జరిగిన మాట వాస్తవం. దీనిపై నేను విచారం వ్యక్తం చేశాను. అయితే, యుద్ధ ప్రాతిపదికన సరిదిద్దుతున్నాం' అని రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. శనివారం అసెంబ్లీలో 22ఏ భూములపై స్వల్పకాలిక చర్చను పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడున్నర గంటల పాటు ప్రసంగించారు. చేయాల్సింది చేసి, కొల్లగొట్టాల్సింది కొల్లగొట్టి నంగనాచిల్లా మాట్లాడుతున్నారని, దొంగే పోలీసును దొంగా దొంగా అన్నట్టుగా బీఆర్ఎస్ వైఖరి ఉందని ధ్వజమెత్తారు.

**47,400 ఎకరాలు తగ్గింది**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యే నాటికి 220 జాబితాలో 1,02,52,690 ఎకరాల భూమి ఉంటే, 2026 ఆగస్టు 31 నాటికి 1,02,05,250 ఎకరాలు ఉందని చెప్పారు. అంటే 47,400 ఎకరాలు తగ్గిందని, ఇంకా తాము లక్షల ఎకరాలు కొత్తగా ఈ జాబితాలో చేర్చింది ఎక్కడని నిలదీశారు. రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి 1,95,812 ఎకరాల వ్యవసాయేతర భూములు 22ఏ జాబితాలో ఉంటే ఇప్పుడు 1,94,543 ఎకరాలున్నాయని, దాదాపు 800 ఎకరాలు తగ్గితే తాము కొత్తగా ఏం చేరుస్తామని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి తొలగించిన ప్రతి అంగుళం భూమికి కాగితాలున్నాయని, టీఎం--15 మాడ్యూల్ ద్వారా ప్రజల పట్టా భూములైన 23వేల ఎకరాలను వారికి ఇచ్చేశామని, జీవోలు, మెమోల ద్వారా మరో 20వేల ఎకరాలు ప్రజలకే ఇచ్చామన్నారు. అయితే, బీఆర్ఎస్ హయాంలో ఈ జాబితా నుంచి తొలగించిన 23వేల ఎకరాల భూమికి కాగితాల్లేవని కమిటీ చెప్పిందన్నారు. 22ఏ జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు తగ్గాయని అనడంలో వాస్తవం లేదన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని, ఇక్కడ పలికే చిలుకలు మాత్రమే వేరని, కానీ పలుకులు మాత్రం ఒకటేనన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు, ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు ఒకే తరహాలో మాట్లాడిన మాటలను స్పీకర్ అనుమతితో సభకు వీడియో ద్వారా వినిపించారు.

**శకుని మామ చేసి ఉంటే..**

'అగిపెట్టెల అబద్ధాల రావు, శకుని మామ తొమ్మిదిన్నరేళ్లు అధికారంలో ఉన్నారు. అప్పుడే వారు ఈ జాబితాను సరిచేసి ఉంటే ఇప్పుడు సమస్య వచ్చేది కాదు. వారు తెచ్చిన ధరణి కారణంగా ఎంతో మంది ఆత్మహత్యల పాలయ్యారు. ఇప్పుడేదో మాట్లాడుతున్నారు. మనిషి రక్తం మరిగిన పులి మళ్లీ మళ్లీ తిరిగినట్టు అధికారం కోసం దోచుకోవడం కోసం నోరు తెరిస్తే అబద్ధాలాడుతున్నారు. కానీ ఆ పులికి తెలియదు.. వచ్చి రేవంత్‌రెడ్డి అనే బోనులో పడతాడని. ముక్కుతాడు వేసి కట్టేస్తాడని తెలియదు. నిద్ర పట్టని రాత్రులు గడుపుతూ రోడ్డెక్కి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. 22ఏ జాబితాతో రాష్ట్రం అతలాకుతలమవుతున్నప్పుడు పిల్లకాకులు అరవడమెందుకు? ప్రధాన ప్రతిపక్ష నేత వచ్చి మాట్లాడొచ్చు కదా? సలహాలు ఇవ్వచ్చు కదా? వసతులు, ఏర్పాట్లు కావాలి కానీ ప్రజలకు సమస్య వచ్చినప్పుడు కనుచూపు మేరలో కనిపించవా? నువ్వున్నప్పుడు నేను మాట్లాడాలనే కోరిక అలానే మిగిలిపోయేట్టుంది' అని పొంగులేటి చెప్పారు.

**మొహం చాటేయడం అలవాటే..**

22ఏ జాబితాలో ఉన్న భూములను చూపెట్టి పేదల కడుపుకొట్టారని, అందుకే సమాధానం చెప్పాల్సి వస్తుందని సభలో గందరగోళం సృష్టించి ప్లాన్ ప్రకారం పారిపోయారని పొంగులేటి అన్నారు. అయితే, చర్చకు మొహం చాటేయడం వారికి అలవాటేనని, సభ నుంచి వారు పారిపోయినా ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇప్పుడు 22ఏ జాబితా కారణంగా అక్కడక్కడా ప్రజలు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే అని, కానీ ధరణిని అమల్లోకి తెచ్చినప్పుడు మూడు నెలల పాటు అసలు రిజిస్ట్రేషన్లనే నిలిపివేశారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి 387 గ్రామాలకు నక్షాల్లేవని, ఆయా గ్రామాల్లో సర్వే చేసి భూముల సమస్యలు తీరుస్తున్నామని చెప్పారు. ఇందుకోసం మొదటి దశలో భాగంగా 70 రోవర్లు కొనుగోలు చేశామని, 32 జిల్లాల్లోని 70 చొప్పున గ్రామాల్లో తొలిదశలో పైలట్ సర్వే చేస్తున్నామన్నారు. నవంబర్ చివరికల్లా ఈ సర్వే పూర్తవుతుందని అన్నారు.

**23వేల ఎకరాలు అక్రమంగా బదిలీ**

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని వారు చేసిన అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహిస్తే అనేక భయంకర విషయాలు వెలుగులోనికి వచ్చాయని పొంగులేటి చెప్పారు. పైలట్‌లో భాగంగా సిద్ధిపేట, సిరిసిల్లలో ఆడిట్ చేస్తే 23వేల ఎకరాల భూమిని 13వేల ఖాతాలకు బదిలీ చేసినట్టు తేలిందన్నారు. ఏ భూమి ఎవరి ఖాతాలోకి వెళ్లింది.. విదేశాల్లో జరిగిన లావాదేవీలేంటి? అక్కడ కట్టుకున్న హోటళ్ల వివరాలను ప్రత్యేక విచారణ బృందం (సెట్)కు పంపామని తెలిపారు. అధికారం పోయిన తర్వాత కూడా అధికారంలోనే ఉన్నామని భ్రమపడుతూ, పాత వ్యవస్థలను ఉపయోగించుకుని పేదల భూములను కొల్లగొట్టాలనే ఆలోచనలను మానుకోవాలని హితవు పలికారు. అసలు 22ఏ భూముల విషయంలో కొన్ని సమస్యలను గుర్తించామని, వాటిపై సభ సూచన మేరకు త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పొంగులేటి వెల్లడించారు. యూఎల్‌సీ భూములు, జీహెచ్‌ఎంసీతో పాటు హెచ్ఎండీఏ, డీటీసీపీలు అనుమతిలిచ్చిన లేఅవుట్లు, జీవో 59, జీవో 118, అసైన్డ్ భూముల్లో కట్టుకున్న ఇళ్లు, ఇందిరమ్మ హౌసింగ్ కింద కేటాయించిన ఇంటి స్థలాలు, నాలా మార్పిడి కాని భూములు, ప్రభుత్వ భూముల్లో అనధికారిక లేఅవుట్ల విషయంలో సమస్యలున్నాయని, వీటిని సభ నిర్ణయం మేరకు పరిష్కరించడానికి ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని పొంగులేటి స్పష్టం చేశారు.

**ధరణి దందాతో రూ.లక్షల కోట్లు కొల్లగొట్టారు...**

--ఎన్నికల్లో ఖర్చుకు వాడారు

--హరీశ్‌రావు సొంత మామకు ప్రభుత్వ భూమిని కట్టబెట్టించారు

--ఇలా పొందినవారిలో పల్లా రాజేశ్వరరెడ్డి, గంగుల కమలాకర్ ఉన్నారు

ధరణి పోర్టల్‌ను అట్టుపెట్టుకుని బీఆర్ఎస్ పెద్దలు రూ.లక్షల కోట్లు కొల్లగొట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అలా వచ్చిన డబ్బును గత ఎన్నికల్లో ఖర్చు కోసం వాడుకున్నారన్నారు. ఎకరాల కొద్దీ భూమిని నిషేధిత జాబితా నుంచి తప్పించి పట్టా భూములుగా మార్చి విక్రయించి భారీగా డబ్బు పోగు చేసుకున్నారన్నారు. అలాంటి లావాదేవీలకు సంబంధించి తమ ప్రభుత్వం గుర్తించిన భూములను తిరిగి నిషేధిత జాబితాలోకి చేరుస్తూ, అవి పేదలకు దక్కేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 22ఏకు సంబంధించి శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చను ప్రారంభిస్తూ ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్‌రావులను ప్రధాన పాత్రధారులుగా పేర్కొంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను శకుని మామ అని, హరీశ్‌రావును అగ్గిపెట్టెల అబద్ధాల రావు, అని కేటీఆర్‌ను డ్రామాల వ్యక్తి అంటూ పదేపదే సంబోధించారు.

**ఉదాహరణలతో సభ ముందు...**

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని అసైన్‌మెంట్, భూదాన్ భూములను నిషేధిత జాబితా నుంచి తప్పించి పట్టా భూములుగా మార్చి ప్రైవేట్ పరం చేశారంటూ మచ్చుకు కొన్ని ఉదంతాలుగా సభ దృష్టికి తెచ్చారు. పొంగులేటి మాటల్లోనే... 'సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో సర్వే నెం.271లో 327.09 ఎకరాల ప్రభుత్వం భూమిని గతంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కోసం కేటాయించింది. ఇందులో 6.18 ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న హరీశ్‌రావు తన సొంత మామ (భార్య తండ్రి) హన్మంతరావుకు కట్టబెట్టించారు. ఇందులో కొంత భూమికి సంబంధించి మిషన్ భగీరథ పరిహారం కూడా పొందారు.

మెదక్ జిల్లా శివంపేట మండలం సిక్లిందాపూర్ గ్రామంలో సర్వే నెం.33 నుంచి 87 వరకు ఉన్న 569.05 ప్రభుత్వ భూమిలో 2023 అక్టోబరు 5న 372.32 ఎకరాలకు సంబంధించి ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్ (ఓఆర్‌సీ) జారీ చేశారు. దాన్ని మొత్తంగా స్వాహా చేశారు. ఆ రూపంలో పోగుచేసుకున్న రూ.కోట్ల మొత్తాన్ని ఎన్నికల ఖర్చుగా వినియోగించారు.

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిప్పలతుర్తి గ్రామ సర్వే నం.58, 59లో ఉన్న 476.30 ఎకరాలు ప్రభుత్వం భూమిలో.... 112.21 ఎకరాల భూమిని 22ఏ జాబితా నుంచి తప్పించి ఓ కుటుంబంలోని సభ్యుల పేర్లతో ఓఆర్‌సీ జారీ చేశారు. ఇక్కడే 195.25 ఎకరాలను కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించి పట్టాలు జారీ చేసే సమయంలో కొందరు పసిగట్టి ఏసీబీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆ బాగోతం వికటించి తిరిగి ఆ భూములు నిషేధిత జాబితాలోకి చేరాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగుల పల్లి గ్రామంలో సర్వే నం. 186 నుంచి 189లో ఉన్న 29.27 ఎకరాల భూదాన్ భూమి ఉండగా, దాన్ని పట్టా భూమిగా కన్వర్ట్ చేయించారు. ఇందులో 24.27 ఎకరాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మరో ఇద్దరి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ భూమి ప్రస్తుత విలువ రూ.3 వేల కోట్ల వరకు ఉంటుంది. ఇప్పుడు దీన్ని మేము తిరిగి నిషేధిత జాబితాలో చేర్చాం.

? ఇదే గ్రామం శంకర్‌హిల్స్ ఏరియాలోని సర్వే నం. 111--191 లోని 460 ఎకరాల భూమికి పట్టాదారులు గతంలో ఓ ప్రైవేటు సంస్థకు జీపీఏ ఇచ్చారు. దాన్ని ఆ సంస్థ 3,333 ప్లాట్లుగా విడదీసి విక్రయిస్తోంది. మరోవైపు ఆ భూమిని మరో సంస్థకు మరోసారి జీపీఏ చేశారు. ఆ సంస్థ ఎకరాల రూపంలో విక్రయిస్తోంది. దీనిపై కొందరు కోర్టుకు వెళ్లగా స్టేటస్‌కో జారీ అయింది. 2022లో నాటి ప్రభుత్వం ఆ భూమిని నిషేధిత జాబితాలో పెట్టింది. తర్వాత 226.06 ఎకరాలను ఆ తర్వాత నిషేధిత జాబితా నుంచి తప్పించి ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారు. అలా పొందినవారిలో బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ కూడా ఉన్నారు'

# పన్నుపై అపోహలొద్దు

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలు రాష్ట్ర ఆర్థిక ఉత్పత్తిలో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయని వివరించారు. శనివారం మధ్యాహ్నం తర్వాత శ్రీధర్‌బాబు బిల్లుపై జరిగిన చర్చలో పలు పార్టీల సభ్యులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. బిల్లులో పెట్టిన 20 శాతాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం మేరకు 10 శాతానికి తగ్గిస్తున్నట్టు చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు వరకు విస్తరించిన హైదరాబాద్ నగరాన్ని పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి చైర్మన్‌గా ప్రత్యేక కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, వరదల నివారణ, చెత్త నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో వివిధ సంస్థలు, శాఖల మధ్య సమన్వయం అవసరమన్నారు. భవిష్యత్‌లో నగర అవసరాలకు అనుగుణంగా ఈ వ్యవస్థ పనిచేసేలా క్యూర్ చట్టాన్ని రూపొందిస్తున్నట్లు వివరించారు. అనంతరం బిల్లు ఆమోదానికి ప్రతిపాదించిన సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా ఈ అంశాన్ని వివరించారు. పన్నుల పెరుగుదలను 20 నుంచి 10 శాతానికి తగ్గిస్తూ బిల్లులో సవరణ చేయాలని సీఎం చేసిన ప్రతిపాదనను సభ ముందు ఆమోదానికి పెట్టారు. ఈ సవరణతోపాటు క్యూర్ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

**ఎంఐఎం, బీజేపీ ఏకాభిప్రాయం**

పాల్వాయి హరీశ్‌బాబు (బీజేపీ) లేవనెత్తిన అంశాన్ని ప్రస్తావిస్తూ కోర్ రీజియన్‌లో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేసే అపెక్స్ కౌన్సిల్ కేవలం విధాన నిర్ణయాల కోసమేనని, ఈ సమావేశాలకు అవసరమైతే మేయర్లను ఆహ్వానిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ కౌన్సిల్ ఏర్పాటు ద్వారా మేయర్లు, కార్పొరేటర్ల స్థానిక అధికారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని వివరించారు. ఇందుకు విభేదించిన హరీశ్‌బాబు అపెక్స్ కౌన్సిల్‌కు మేయర్లను రమ్మనకపోతే వారికి ఇంకేం అధికారాలుంటాయని ప్రశ్నించారు. ఎంఐఎం సభ్యుడు జుల్ఫికర్ అలీ జోక్యం చేసుకుంటూ.. అపెక్స్ కౌన్సిల్ సమావేశాలకు మేయర్లను ఆహ్వానించాల్సిందేనని డిమాండ్ చేశారు. దీంతో పాల్వాయి హరీశ్‌బాబు బల్లలు చరిచి మరీ అభినందించారు. ఎంఐఎం సభ్యుడు కూడా అదే చెబుతున్నాడంటూ అధికార పక్షానికి చూపెట్టే ప్రయత్నం చేశారు. వెంటనే శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ... జుల్ఫికర్ అలీని హరీశ్‌బాబు గైడ్ చేస్తున్నారని, అందుకే ఆయన ఆ కోణంలో మాట్లాడుతున్నారని బదులిచ్చారు. మూడు కార్పొరేషన్లను నియంత్రించేందుకు అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం లేదని, ఈ కౌన్సిల్ విశాల దృక్పథంతో పనిచేస్తుందని వివరణ ఇచ్చారు.

**ప్రజలపై తీవ్ర భారం: అక్బరుద్దీన్**

క్యూర్ బిల్లులోని పలు అంశాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. బిల్లు న్యాయస్థానాల్లో నిలవదని, సెలక్ట్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారు. క్యూర్ పరిధిలోని కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్ల అధికారాలకు కత్తెరేసి కీలక అధికారాలను క్యూర్ అపెక్స్ కౌన్సిల్‌కు, పురపాలక, పట్టణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి నేతృత్వంలోని క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి అప్పజెప్పారని తప్పుబట్టారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు అధికారాలు అప్పజెప్పకపోతే ఎన్నికలు నిర్వహించి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వార్షిక అద్దె విలువకి బదులుగా ప్రభుత్వం నిర్ణయించే మార్కెట్ విలువ ఆధారంగా ఆస్తి పన్నులను విధించాలని బిల్లులో పొందుపర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. స్థలం, భవనం మార్కెట్ విలువలను కలిపి ఆస్తి పన్నులు విధిస్తే నగర ప్రజలపై తీవ్ర భారం పడుతుందని తప్పుబట్టారు. ఏటా 20 శాతం ఆస్తి పన్నులు పెంచాలని బిల్లులో ప్రతిపాదించడాన్ని వ్యతిరేకించారు. ఆస్తుల మ్యుటేషన్ చేసుకున్న మాత్రాన వాటిపై హక్కులు రావని బిల్లులో పెట్టారని తప్పుబట్టారు. మరో ఆరు నెలల్లో మూడు కార్పొరేషన్ల ఎన్నికలకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ బిల్లుతో ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. హైదరాబాద్‌లో భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకి సంబంధించిన రూ.1,400 కోట్లు విలువైన కాంట్రాక్టును ఒకే కంపెనీకి ప్రభుత్వం ఇవ్వడాన్ని అక్బరుద్దీన్ ప్రశ్నించారు. బిల్లుపై బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, నవీన్‌యాదవ్ సైతం మాట్లాడారు.

**కోర్టుల్లో నిలబడదు: పాల్వాయి హరీశ్**

'క్యూర్'చట్టం న్యాయస్థానం ముందు నిలబడదని, దానిని ఉపసంహరించుకోవాలని బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీశ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే... మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఎలాంటి అధికారాలు ఉండవని, సీఎంకు అపరిమిత అధికారాలను కట్టబెడ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లుకు సంబంధించి 4,100 అభ్యంతరాలు వస్తే.. అందులో 3 వేలకు పైగా ఆస్తిపన్ను పెంపుదలపై ఆందోళన వ్యక్తమైందన్నారు.

**విశ్వనగరం ట్యాగ్ ఉండాలి: కూనంనేని సాంబశివరావు**

వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌కు విశ్వనగరం ట్యాగ్ ఉండాలని, అందుకోసం అధికార వికేంద్రీకరణతో మరింత అద్భుత నగరంగా తీర్చిదిద్దాలని సీపీఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు చెప్పారు. విశ్వనగరం ట్యాగ్ వస్తేనే.. పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారన్నారు. విస్తీర్ణంలో మూడో స్థానంలో.. జనాభాలో ఏడో స్థానంలో మన రాజధాని ఉందన్నారు.

**మండలిలో క్యూర్ బిల్లు**

జిల్లాల విభజన అంతా అశాస్త్రీయమే: శ్రీధర్‌బాబు

సాక్షి, హైదరాబాద్: పది జిల్లాలున్న తెలంగాణ రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా ఎలా విభజించారో బీఆర్ఎస్ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జిల్లాల విభజన పూర్తిగా అశాస్త్రీయంగా జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే క్యూర్ బిల్లును రూపొందించినట్లు వివరించారు. శాసనమండలిలో ఆయన క్యూర్ బిల్లును ప్రవేశపెట్టి మాట్లాడారు.

## అన్ని సౌకర్యాలు అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అన్నారు. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలి**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే నిర్వాహకులు ఆ వివరాలు స్థానిక కమిషనరేట్?కు అందించాలని సూచించారు. ఊహించని పరిణామాలు జరిగినపుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.

**మండపాల సమాచారం ముందుగానే ఇవ్వాలి**

ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మల కుంటలు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద చుట్టూ క్రేన్స్ ఏర్పాటుకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్?, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్ హాజరయ్యారు.

## ఎప్పటిలోగా తొలగిస్తారో చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

తొందరలో లిస్ట్ అప్‌లోడ్ చేయడం వల్ల తప్పు జరిగిందని పొంగులేటి ఒప్పుకున్నారన్నారు. తప్పు ఒప్పుకున్నప్పుడు బాధితులకు క్షమాపణ చెప్పి, సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 22ఏ జాబితాలో ఎన్ని ఎకరాలు చేర్చారు, ఎన్ని తొలగించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు జాబితా నుంచి తొలగించినట్టే ప్రజల భూములను కూడా జాబితా నుంచి తొలగించాలని హరీశ్‌రావు కోరారు.

**కాంగ్రెస్ సర్కారే భూమి, ఎన్‌వోసీ ఇచ్చింది..**

తన కుటుంబ సభ్యులపై పొంగులేటి చేసిన ఆరోపణలను హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. తన మామ హన్మంతరావు రిటైర్డ్ బ్యాంకు అధికారి అని, ఆయన కొండపాకలో భూమి కబ్జా చేశారన్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఎక్స్ సర్వీస్‌మన్ సత్యనారాయణకు 1995లో అప్పటి ప్రభుత్వం ఆ భూమిని కేటాయించిందని, 2010లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌వోసీ ఇచ్చిందని వివరించారు. ఆ ఎన్‌వోసీ ఆధారంగా తన మామ చెక్ ద్వారా డబ్బు చెల్లించి, అప్పటి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. భూమి కేటాయించి ఎన్‌వోసీ ఇచ్చిందీ కాంగ్రెస్... రిజిస్ట్రేషన్ చేసింది కూడా నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఎకరం రూ.15 కోట్లు విలువ చేస్తుందని చెబుతూ, రూ.50 లక్షలకు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ పొంగులేటి చేసిన వ్యాఖ్యలు కూడా తప్పేనన్నారు. కొండపాక సిద్దిపేట నియోజకవర్గంలో కాకుండా గజ్వేల్ నియోజకవర్గంలో ఉందని, ఈ విషయంలోనూ మంత్రి తప్పుగా మాట్లాడారని పేర్కొన్నారు. నాదర్‌గుల్, ఖాజాగూడ భూములు, ఫీనిక్స్ కంపెనీ ఒప్పందం తదితర అంశాలపై తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

**నిరూపిస్తే రాజీనామా చేస్తా: పల్లా**

జనగామ, వట్టినాగులపల్లి భూముల వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. వట్టినాగులపల్లిలో రూ.3 వేల కోట్ల విలువైన 29 ఎకరాల భూదాన్ భూమిని తాను తీసుకున్నానని పొంగులేటి ఆరోపించారని, ఇందులో వాస్తవం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే తనకు ఎకరం పది గుంటల భూమికి అగ్రిమెంట్ జరిగిందని, రాష్ట్రం ఏర్పడిన తొలి నెలలోనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని తెలిపారు. ఇది భూదాన్ భూమి కాదని 2008లోనే కోర్టు స్పష్టం చేసిందన్నారు. తనకు ఉన్నది ఎకరం పది గుంటలేనని, 33 ఎకరాల్లో మైనంపల్లి సోదరులు ప్లాట్లు కొనుగోలు చేశారని, అందులో 8.10 ఎకరాలు మైనంపల్లి చంద్రశేఖర్ పేరున ఉన్నాయని, వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాను హరీశ్‌రావుతో కలిసి జనగామకు వెళ్లి ప్రభుత్వ అక్రమాలను బయటపెట్టినందుకే తనపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. తన భూమిని 22ఏ జాబితాలో చేర్చి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, కోర్టు కూడా తన భూమి విషయంలో జోక్యం చేసుకోవద్దని చెప్పిందన్నారు. 29 ఎకరాల భూమి తనదని పొంగులేటి నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే పొంగులేటి రాజీనామా చేస్తారా అని పల్లా సవాల్ విసిరారు.

## 12 గంటలు ఉత్త 'కోతలే'

**మహబూబ్‌నగర్:** ఎల్‌నినో, వర్షాభావంతో రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. వరుణుడు కరుణించకపోతాడా అనే ఆశతో వర్షాధారంగా సాగు చేసిన పంటలు ఇప్పటికే చేతికందకుండా పోయాయి. బోర్లు, బావుల కింద వేసినవి సైతం ఎండుముఖం పడుతుండటంతో రైతాంగం కన్నీరుమున్నీరవుతోంది. వ్యవసాయానికి త్రీఫేస్ కరెంట్ సరఫరాలో అప్రకటిత కోతలు అమలు చేస్తుండడమే ఇందుకు కారణం. నీళ్లున్నా, విద్యుత్ కోతలతో తడులందించలేని దుస్థితిలో పలు ప్రాంతాల్లో రైతులు రోడ్డెక్కుతున్నారు.

**దాదాపుగా 5 నుంచి 8 గంటలు మాత్రమే..**

రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో మొత్తంగా 1,19,55,375 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో వరి 50,92,817, పత్తి 48,21,503 ఎకరాల్లో సాగైనట్లు వ్యవసాయశాఖ నివేదికలు చెబుతున్నాయి. మొత్తం సాగులో వరి, పత్తి పంటల వాటా 82.9 శాతంగా ఉంది. అయితే వ్యవసాయానికి 12 గంటలపాటు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా.. ఐదు నుంచి ఎనిమిది గంటలే ఇస్తున్నట్లు 'సాక్షి'బృందం పరిశీలనలో తేలింది. ఉదయం 5.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిరంతరాయంగా త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా.. దఫాల వారీగా అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. జిల్లాల వారీగా సరఫరా సమయాలతోపాటు కోతల సమయంలోనూ తేడాలు ఉన్నాయి.

**ఒక్కో జిల్లాలో ఒక్కోలా..**

-- జోగుళాంబ గద్వాల జిల్లాలో జిల్లాలో వ్యవసాయానికి కేవలం ఐదారు గంటలు మాత్రమే త్రీఫేస్ కరెంట్ ఇస్తున్నారని.. అది కూడా లో ఓల్టేజీతో సరఫరా చేస్తుండడంతో మోటార్లు కాలి పోతున్నాయి.

-- ఖమ్మం జిల్లాలో రోజుకు ఐదు నుంచి ఏడు గంటలే వ్యవసాయ విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రాంతాల వారీగా ఉదయం 8 నుంచి 12 గంటల వరకు కోత పెడుతుండడంతో చివరి పంటకు నీరందడం లేదు. వేంసూర్ మండలంలో బోరుబావుల్లో నీళ్లున్నా.. తడులందకపోవడంతో పలువురు రైతులు ఎండిన వరిని తొలగించి.. జొన్న సాగు చేపట్టారు.

-- కామారెడ్డి జిల్లాలో రోజుకు ఆరు నుంచి ఏడు గంటలు మాత్రమే వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు రైతులు చెబుతున్నారు. కరెంట్ ట్రిప్ కావడం, లోఓల్టేజీ సమస్యతో మోటార్లు తరచు కాలిపోతున్నాయని.. ఒకసారి మరమ్మతుకు వస్తే అదనంగా రూ.10 వేల వరకు ఖర్చు వస్తోందన్నారు.

-- నిజామాబాద్ జిల్లాలో ఉదయం 8, 9 గంటలకు మొదలై సాయంత్రం 5 గంటల వరకు త్రీఫేస్ కరెంట్ ఇస్తున్నారు. మధ్యమధ్యలో రెండు గంటల పాటు కోత పెడుతున్నారు.

-- ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయ కరెంట్ ఉదయం 7.30 గంటలకు ఇస్తున్నారు. మధ్యమధ్యలో కోతలతో మొత్తం 8 గంటలపాటే సరఫరా చేస్తున్నట్లు రైతులు తెలిపారు.





# ‘సలార్’ ఫైట్ పాక్‌లో కాపీ.. అసలు నిజమేంటి?

పాన్ ఇండియా స్టార్ అయిన తర్వాత ప్రభాస్ చేసిన ఫుల్ లెంగ్త్ యాక్షన్ సినిమా ‘సలార్’. కేజీఎఫ్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించేసరికి ఈ మూవీపై విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. కానీ విడుదల విషయంలో పలుమార్లు వాయిదా పడటంతో ఎందుకనో థియేటర్లలో సరిగా ఫెర్ఫార్మ్ చేయలేదు. కానీ తర్వాత కాలంలో ఓటీటీ, టీవీలో ప్రసారమైన తర్వాత విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పటికీ ఏదో ఒక సందర్భంలో ‘సలార్’ గురించి వినిపిస్తూనే ఉంటుంది. కానీ రీసెంట్‌గా కొన్నిరోజుల నుంచి ‘సలార్’ ఫైట్ సీన్‌ని పాకిస్తాన్‌కి చెందిన ఓ సినిమాలో కాపీ కొట్టారని చెప్పి సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. కానీ ఇది ఏ మాత్రం నిజం కాదు. పాక్‌కి చెందిన హసీబ్ బిలాల్ అనే ఇన్ఫ్లుయెన్సర్.. ఏఐ ఉపయోగించి ‘సలార్’ స్ఫూర్తిగా తన ప్రతిరూపంలో వీడియో సృష్టించి దానిని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు. చూడటానికి ఇది రియల్‌గా ఉండేసరికి చాలామంది ఇది నిజమని అనుకుంటున్నారు. ఇకపోతే ప్రస్తుతం ఫౌజీ, స్పిరిట్, కల్కి 2 సినిమాలతో ప్రభాస్ బిజీగా ఉండగా.. మరోవైపు ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్‌తో ‘డ్రాగన్’ చేస్తున్నాడు. మరి వీళ్లు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాత ‘సలార్ 2’ కోసం కలుస్తారేమో చూడాలి? దీని కోసం ప్రభాస్ ఫ్యాన్స్ కాస్త గట్టిగానే ఎదురుచూస్తున్నారు.

# రచ్చ లేపడానికి రెడీ.. ఒక్క పోస్టుతో ‘స్వయంభూ’పై అంచనాలు పెంచేసిన నిఖిల్



యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ చిత్రం ‘స్వయంభూ’పై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై నిఖిల్ తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ పంచుకున్నారు. ఒకే సినిమా కోసం 175 రోజులు షూటింగ్ చేయడం, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉండటం తన కెరీర్‌లో ఇదే తొలిసారని ఆయన తెలిపారు. మంచి ప్రయత్నాలకు సమయం పడుతుందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు నిఖిల్ తన ‘ఎక్స్’ ఖాతాలో పోస్ట్ చేశారు. “‘స్వయంభూ’ ఒక పాన్ ఇండియా చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మంచి పనులకు సమయం పడుతుంది. మేము దాదాపు ఆ దశకు చేరుకున్నాం. ఒకే సినిమా కోసం 175 రోజులు షూట్ చేస్తానని, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉంటాయని నేను ఎప్పుడూ ఊహించలేదు. కానీ... రచ్చ లేపడానికి రెడీ. త్వరలోనే విడుదల తేదీ ప్రకటన ఉంటుంది” అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది. ఇటీవల హీరోయిన్ సంయుక్త పుట్టినరోజు సందర్భంగా, ఆమె పోషిస్తున్న ‘భూమి’ పాత్రకు సంబంధించిన ఒక బీటీఎస్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె పడిన కష్టం స్పష్టంగా కనిపించింది. ఈ సినిమా కోసం సంయుక్త ఎంతో ధైర్యంగా ఒక ప్రమాదకరమైన స్టంట్ చేశారని దర్శకుడు భరత్ కృష్ణమాచారి గతంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లిలో చిత్రీకరించిన ఒక సన్నివేశంలో, కింద నది ప్రవహిస్తుండగా కేవలం ఒకే ఒక్క హార్నెస్ సాయంతో ఆమె రెండు రోజుల పాటు తాడుపై వేలాడుతూ పర్వతాన్ని అధిరోహించారని వివరించారు. ఈ సినిమా కోసం హీరో నిఖిల్ కూడా వియత్నాం వెళ్లి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. రెండు చేతులతో కత్తి యుద్ధం చేయడంలో ఆయన ప్రావీణ్యం సంపాదించారు. కేవలం హీరో, హీరోయిన్లు మాత్రమే కాకుండా సినిమాలో నటించిన వందలాది మంది సహాయ నటీనటులకు కూడా వియత్నాం నుంచి వచ్చిన నిపుణులతో కత్తి యుద్ధంలో శిక్షణ ఇప్పించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో దాదాపు 60 రోజుల పాటు భారీ క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. భారతీయ సాంస్కృతిక వారసత్వపు మూలాలతో, ఒక యోధుడి గాథ ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ‘స్వయంభూ’ విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నా సినిమాలను నేను చూడలేను

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె ‘వైబ్’ అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు ‘బట్వారా 1947’ చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. ‘వైబ్’లో ఆమె ‘మేడమ్ హెచ్’ అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు ‘ఇంపాస్టర్ సింద్రోమ్’ అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు ‘చేయగలనా, లేదా?’ అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. “నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది” అని ప్రీతి వెల్లడించింది.



## మహిళలు మాత్రమే తాళి వేసుకోవాలా.. పెళ్లి గుర్తుగా పురుషులు కూడా ఏదైనా ధరించాలి: నటి నమిత



ఒకప్పుడు దక్షిణాది చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి నమిత... పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా వివాహ వ్యవస్థ, మహిళలపై అమలవుతున్న సంప్రదాయ నిబంధనలపై చేసిన వ్యాఖ్యలతో మరోసారి చర్చల్లో నిలిచారు. వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల జీవితాలను, భావోద్వేగాలను కలిపే సమానమైన బంధమని... అలాంటప్పుడు పెళ్లికి సంబంధించిన నియమాలు, బాధ్యతలు కేవలం మహిళలకే ఎందుకు పరిమితం కావాలని ఆమె ప్రశ్నించడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వివాహ ఆచారాల గురించి మాట్లాడుతూ... పెళ్లి తర్వాత మహిళలు ఎలా ఉండాలి, ఏం ధరించాలి, ఏయే సంప్రదాయాలను పాటించాలి అనే విషయంలో సమాజంలో ఎన్నో నియమాలు ఉంటాయని నమిత అన్నారు. కానీ పురుషుల విషయంలో ఇలాంటి నిబంధనలు, ఆంక్షలు చాలా తక్కువగా ఉండటం సరైనది కాదని... మారుతున్న కాలానికి అనుగుణంగా అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వివాహానికి గుర్తుగా మహిళలు మాత్రమే తాళిబొట్టు ఎందుకు ధరించాలని, పెళ్లయిందనే గుర్తింపుగా పురుషులు కూడా ఏదో ఒక గుర్తును ఎందుకు ధరించకూడదని ఆమె అన్నారు. నమిత చేసిన ఈ వ్యాఖ్యలకు సోషల్ మీడియాలో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఆధునిక కాలంలో భార్యాభర్తలిద్దరికీ సమాన హక్కులు, ప్రాధాన్యత ఉండాలని కోరుకునే కొందరు నెటిజన్లు ఆమె వ్యాఖ్యలను సమర్థిస్తుండగా... మరికొందరు మాత్రం తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాల ప్రాధాన్యతను అర్థం చేసుకోకుండా ఇలా ప్రశ్నించడం సరికాదని విమర్శలు గుప్పిస్తున్నారు.



# వెంకీ-త్రివిక్రమ్ ‘ఆదర్శ కుటుంబం’ టీజర్ ఇదిగో.. నవ్వులతో మొదలై థ్రిల్లింగ్ మలుపు!

తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్లలో విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌లది ఒకటి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ‘ఆదర్శ కుటుంబం’ (హౌస్ నెం: 47 / శాఖ 47) సినిమా నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ వచ్చింది. తాజాగా విడుదలైన ఈ చిత్రం టీజర్, అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్ ఆరంభం నుంచి త్రివిక్రమ్ మార్క్ స్పష్టంగా కనిపించింది. సరికొత్త లుక్‌లో కనిపించిన వెంకటేశ్, తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో కట్టిపడేశారు. “డబ్బు సబ్బు లాంటిది రా, చేతులు కడుక్కోవడానికే పనికొస్తుంది”, కుటుంబం అప్పుల లెక్కలు చెప్పే సన్నివేశాలు, వంటింట్లో జరిగే సంభాషణలు ప్రేక్షకుల పెదాలపై నవ్వులు పూయించాయి. మధ్యతరగతి కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను వినోదాత్మకంగా చూపిస్తూనే, కథలో కీలక మలుపును పరిచయం చేశారు. కుటుంబమంతా కలిసి ‘శాఖ 47’ అనే పేరున్న ఓ డ్యూప్లెక్స్ ఇంట్లోకి మారడంతో కథ మరో స్థాయికి వెళుతుంది. అంతా సంతోషంగా సాగుతున్న సమయంలో ఓ క్రైమ్ సంఘటన జరగడం, విలన్ ఎంట్రీతో టీజర్ ఒక్కసారిగా సీరియస్ టర్న్ తీసుకుంటుంది. దీంతో ఈ సినిమా కేవలం కుటుంబ కథ మాత్రమే కాదని, ఇందులో థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉన్నాయని స్పష్టమవుతోంది. కామెడీ, ఎమోషన్స్, సస్పెన్స్‌తో కూడిన ఒక సంపూర్ణ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను త్రివిక్రమ్ సిద్ధం చేసినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ సరసన ‘కేజీఎఫ్’ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. నారా రోహిత్, దివ్యేందు శర్మ, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిశోర్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో భాగమయ్యారు. తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు అదనపు ఆకర్షణగా నిలిచింది. నిర్మాతలు ఈ చిత్రాన్ని గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విడుదలైన కొద్ది గంటల్లోనే విశేష స్పందన రాబట్టుకున్న ఈ టీజర్, సినిమాపై ఉన్న అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512